నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 29, డిసెంబర్ 2022 16 పేజీలు





## ఫ్లైఓవర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కేంద్ర మంత్రి మంగళనాథ్ పాండే

2లో...






2 లో..

## రాష్ట్ర నిధులు.. ఫ్రీజింగ్

కేంద్ర నిధులు హాంఫట్

నిధుల మళ్లింపుపై పెదవి విరుస్తున్న సర్పంచ్‌లు

గుండాల, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి చాలా తెలివిని ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తుంది. వాస్తవంగా గ్రామ పంచాయతీలకు జనరల్ ఫండ్, స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్, కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ నుండి నిధులు విడుదలవుతుంటాయి. గత నాలుగు మాసాలుగా గ్రామ పంచాయతీ ఖజానాలో నిధులుండీ వివిధ అభివృద్ధి పనులు చేపట్టి బిల్లుల చెల్లింపు కోసం చెక్కులను సిస్టం ద్వారా జనరేట్ చేసినా సర్పంచ్‌లు నిధులు పొందలేకపోయారు. ఖజానాలో కాసుల నిల్వలు కనిపిస్తున్నా విత్‌డ్రా చేసుకోలేని దుర్భర పరిస్థితి నెలకొనడంతో అప్పుసప్పు చేసి వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని ఇప్పటికే సర్పంచ్‌లు గగ్గోలు పెడుతున్నారు.



## పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఆరు పేపర్లు

ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

నడిగూడెం, ప్రభాతవార్త

2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వార్షిక పరీక్షలను ఆరు పేపర్లతో నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో 11 పేపర్లు ఉండగా ప్రస్తుతం ఆరు పేపర్లకు కుదిస్తూ పరీక్షలు

## ఇళ్ల నిర్మాణ.. భారం

పెరిగిన మెటీరియల్ ధరలు

పనులు దొరకక వలస పోతున్న భవన నిర్మాణ కార్మికులు



నడిగూడెం, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం భారంగా తయారైంది. ప్రతి ఒక్కరూ స్వంత ఇళ్లు నిర్మించుకోవాలని కోరిక ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో ఇళ్ల నిర్మాణం భారంగా తయారవడంతో ముందుకు రాని పరిస్థితి నెలకొంది. ఇల్లు కట్టి చూడు... పెళ్లి చేసి చూడు అని అంటుంటారు పెద్దలు. పరిస్థితులను గమనిస్తే పెద్దలు చెప్పిన సామెత అందరికీ నిజమే అనిపిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్వంత ఇళ్లు నిర్మించుకోవాలని ఆలోచన ఉన్నప్పటికీ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో భారమైంది.



## జనవరి 4న యువజనోత్సవ పోటీలు

భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

జిల్లా స్థాయి సాంస్కృతిక, క్రీడలు అంశాలలో వచ్చే జనవరి 4వ తేదిన యువజనోత్సవ పోటీలు నిర్వహించబడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆదేవాల మేరకు జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన కళాకారులైన యువతీ యువకులకు జానపద నృత్యం, జానపద గీతం రెండు అంశాలను




## గంజాయి సీజ్

8 మంది నిందుతులు అరెస్ట్

కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్

# రాష్ట్ర నిధులు ఫ్రీజింగ్

(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉంటే కేంద్రప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు అందేలా పిఎఫ్ఎంఐసి పేరుతో ప్రత్యేక ఖాతాను ఇటీవల తెరిపించింది. ప్రతీసారి విడుదల చేసే నిధులను రాష్ట్రప్రభుత్వం దారిమళ్లిస్తుందని వాధించిన కేంద్రప్రభుత్వం నేరుగా 15వ ఆర్థిక సంఘం నిధులను ఇటీవల గ్రామ పంచాయతీల వారిగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఖాతాలను ఈ నెల 3వ వారంలో జమచేసింది. ఇప్పటికే నిధులలేమితో సతమతమవుతున్న సర్పంచ్‌లు రాష్ట్రప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని గ్రహించి జనరల్ ఫండ్, స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఖజానాలో నిధుల నిల్వతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి నిధుల విత్‌డ్రా కోసం చెక్కులను చాకచక్యంగా 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ నుంచి చెల్లింపులు జరిగేలా మౌకిక ఆదేశాలు జారీచేసింది. ఇటీవల కేంద్రప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం గ్రాంటు కింద యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 421 గ్రామపంచాయతీలకు గాను సుమారుగా రూ.6.5 కోట్ల నుధులను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నిధులలేమి సమస్యలేదని చాకచక్యంగా 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్, ట్యాంకర్ల ఈఎంఐలు, గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలతో పాటు గ్రామాల్లో చేపట్టిన ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో చేసిన పనులకు చెల్లింపులను 15వ ఆర్థివ సంఘం గ్రాంట్ నుండి చెల్లింపులు చేస్తున్నారు. వాస్తవంగా గ్రామ సర్పంచ్‌లు గత 8 నెలల కితం జనరల్ ఫండ్, ఎస్ఎఫ్‌సి నిధుల ఖాతాల్లో నిల్వ ఉన్న ఆర్థిక వనరులను గమనించి వివిధ అభివృద్ధి పనులను చేపట్టారు. చేసిన పనులకు చెక్కులు జనరేట్ చేసి నెలలు గడిచిపోతున్నా డబ్బులు అందక, అప్పుల సుడిగుండంలో నరకయాతన అనుభవించారు. ఈ సమస్య నుండి గట్టెక్కించడానికి రాష్ట్రప్రభుత్వం గత కొంతకాలంగా స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుండి విడుదల చేయాల్సిన బకాయి నిధులను విడుదల చేయకుండా తెలివిగా జనరల్ ఫండ్, ఎస్ఎఫ్‌సి నిధుల నుండి నిధులు చెల్లింపులు జరిగేలా జనరేట్ చేసిన చెక్కులను 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి విడుదల చేసే ప్రక్రియకు అధికారులు పచ్చజెండా ఊపారు. పిఎఫ్ఎంఐసి ఖాతాకు కేంద్రప్రభుత్వం నుండి నేరుగా నిధులు వస్తాయని గంపెడు ఆశలతో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజల కనీస అవసరాల నిమిత్తం చేపట్టాల్సిన పనులను గుర్తించారు. కాగా రాష్ట్రపభుత్వం బకాయి నిధులను విడుదల చేయకుండా ఇటీవల కేంద్రప్రభుత్వం విడుదల చేసిన గ్రాంట్ నుంచే గతంలో చేసిన పనులకు చెల్లింపులు జరిగేలా జనరేట్ చేసిన చెక్కులకు ఖజాను సర్దుబాటు చేస్తుండడంతో తాము కొత్తగా గ్రామాల్లో ఏమేరకు అభివృద్ధి పనులు చేపట్టగలుగుతామో అని తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వం మొదట్లో గ్రామ పంచాయతీలకు నిధుల వరద కురిపించినప్పటకీ ఇటీవల స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నిధులకు ఫ్రీజింగ్ చేయడంతో నిధులుండీ చెక్కులను విత్‌డ్రా చేసుకోలేని దునిస్థితి నెలకొన్నదని పేరువెళ్లడించడానికి నిరాకరించిన పలువురు సర్పంచ్‌లు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వం వేల రూపాయలను విద్యుత్ బకాయి బిల్లులతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆర్థిక గ్రాంటు నిధుల నుండి దారి మళ్లిస్తుందని, ఫలితంగా చేసిన పనులకు బిల్లులు పొందలేక ఒకవైపు, గ్రామాల్లో కొత్త అభివృద్ధి పనులు చేపట్టలేక ప్రజలు నిలదీస్తుంటే తాము ముఖం చాటేయ్యాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొన్నదని సర్పంచ్‌లు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఇదిలా ఉండగా కేంద్రప్రభుత్వం ఇటీవల సర్పంచ్, ఉపసర్పంచ్ పేరిట డిజిటల్ కీని తయారుచేసింది. సదరు కీ సైతం గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శుల వద్ద భద్రపర్చాల్సి ఉంది. కాగా నేటి వరకు సదరు డిజిటల్ కీలు కొంతమండి సెక్రెటరీలకు మాత్రమే చేరినా మిగిలిన గ్రామాల కార్యదర్శులకు డిజిటల్ కీలను ఎలా ఉపయోగించాలో వాటిపై కనీస అవగాహన కల్పించకపోవడం ఒకొత్తైతే, సదరు డిజిటల్ కీలు మండల స్థాయి అధికారుల వద్దనే ఉంచుకున్నట్లు సమాచారం. కీలు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్‌ల పేరున ఉన్నప్పటికీ నోట్‌ఫైల్ మేరకు నిధులను పంచాయతీ కార్యర్శులు విడుదల చేయించాల్సిన అవసరం ఉంది. నిధులలేమి సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న గ్రామ పంచాయతీలకు మరింత ఆర్థిక పరిపుష్టి కలిపించాల్సిన ప్రభుత్వం గత కొన్ని నెలలుగా నిధులేని కల్పిస్తుండడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. దీనికితోడు కొంతమంది సర్పంచ్‌లు ఎస్ఎఫ్‌సి, జనరల్ ఫండ్ నిధులను నుండి డ్రా చేయడానికి జనరేట్ చేసిన చెక్కులను 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ నుండి నిధులు డ్రా చేసేందుకు దారిమళ్లిస్తున్న వైనంపై న్యాయస్థానాలను ఆశ్రయించేందుకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలను అభివృద్ధిపైపు పరిగెత్తించేందుకు రాష్ట్రప్రభుత్వం గతంలో ఏమేరకు నిధుల వరద కురిపించిందో అదే తరహాలో నిధుల కొరత లేకుండా బకాయి నిధులను ఎలా విడుదల చేసి, ఏ మేరకు గ్రామాల అభివృద్ధికి చేయుతనిస్తారో వేచి చూడాల్సిందే.

# ఇళ్ల నిర్మాణ భారం

(మొదటి పేజీ తరువాయి..)

2019వ సంవత్సరం కోవిడ్ వ్యాప్తి ప్రారంభమైనప్పటి నుండి ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించే మెటీరియల్ ధరలు విపరీతంగా పెరిగాయి. వరుసగా మూడు సంవత్సరాలు ధరలు పెరుగుతూ వచ్చాయే తప్ప తగ్గిన దాఖలాలు లేవు. దీంతో ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. ఒకవైపు మెటీరియల్ ధరలు, మరో వైపు ఇళ్లు నిర్మించే కూలీల వేతనాలు కూడా పెరిగాయి. ఈ క్రమంలో ఇళ్లు నిర్మించుకున్న దాని కంటే నిర్మించిన ఇళ్లను కొనుగోలు చేసుకుంటే మంచిదనే నిర్ణయానికి ఎంతో మంది వచ్చారు. తాపీ మేస్త్రీ ప్రస్తుతం రోజుకు రూ. 1000 కూలీ తీసుకుంటున్నాడు. ఒక్కొక్క కూలీకి రోజుకు రూ. 600 వేతనం చెల్లిస్తున్నారు. ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించే సిమెంట్ బస్తా ధర రూ. 350 పలుకుతుంది. రూ. 250 ధర పలికిన సిమెంట్ బస్తా రూ. 350కు చేరడంతో ఇళ్లు నిర్మించుకునే యజమానులకు భారమైంది. ఒక ట్రాక్టర్ ఇసుకకు రూ.6 వేలు చెల్లిస్తున్నారు. సంవత్సర కాలంలోనే ఇసుక ధర రెండింతలు పెరిగింది. ఐరన్ క్వింటా రూ. 6 వేల నుండి 7 వేలు ధర పలుకుతుంది. తలుపులకు ఉపయోగించే కర్ర ఒక్క ఫీట్ రూ. 1400 నుండి రూ. 1500 ధర పలుకుతుంది. మట్టితో తయారు చేసిన ఒక్కొక్క ఇటుక ఖరీదు రూ. 7 ఉంది. సిమెంట్‌తో తయారు చేసిన ఒక్కొక్క ఇటుక ఖరీదు రూ. 20 పలుకుతుంది. ఒక్కొక్కటిగా ధరలు పెరుగుతూ పోతుంటే ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాలో పేద, మధ్య తరగతి ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. రూ. 4-5 లక్షలలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవచ్చని పనులు ప్రారంభిస్తే పూర్తి అయ్యే సరికి రూ. 10 లక్షలు ఖర్చు అవుతున్న పరిస్థితి ఏర్పడింది. మెటీరియల్ ధరలు, కూలీలు పెరగడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అంతగా ఇళ్ల నిర్మాణం జరగడం లేదు. పనులు దొరకక భవన నిర్మాణ కార్మికులు, రోజు వారీ కూలీలు పట్టణాలు, నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రత్యామ్నాయ మార్గాలకై అన్వేషిస్తున్నారు. ఇళ్ల నిర్మాణంలో పలు యంత్రాలను కూడా వినియోగిస్తుండడంతో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి పనులు ఉన్న ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ఒక్కొక్క సారి వరుసగా 10-15 రోజుల పాటు కార్మికులకు పనులు దొరకని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో అర్హులైన వారందరికీ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వస్తాయని ఆశించినప్పటికీ నిరాశే ఎదురవుతుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2015లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ప్రారంభించింది. మొదటి విడతగా ఒక్కొక్క గ్రామంలో 40 ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తిగావించారు. కొన్ని చోట్ల పనులు ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. కొన్ని గ్రామాలకు ఇళ్లే మంజూరు కాలేదు. దీంతో అర్హులైన పేదలు, మధ్య తరగతి వారికి ప్రభుత్వం అందించే ఇళ్లు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. స్వంతంగా ఇళ్లు నిర్మించుకోవాలంటే అనుకున్న అంచనా వ్యయం పెరగడంతో ముందుకు రాని పరిస్థితి నెలకొంది. రోజు రోజుకు పెరుగుతున్న మెటీరియల్ ధరలు, కూలీల వేతనాలతో పేదవాడి స్వంత ఇళ్లు నిర్మించుకునే కల నెరవేరడం లేదు.

# 16 కేజీల గంజాయి సీజ్

**సూర్యాపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

16 కేజీల గంజాయి తరలిస్తున్న దుండగులను బుధవారం కోదాడ పట్టణ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెలితే మొత్తం 9 మంది దుండగులు గంజాయిని తరలిస్తుండగా పోలీసులు వారిని పట్టుకొని గంజాయిని స్వాదీనం చేసుకోవడం జరిగింది. నిందుతుడు 1. పెరుమాళ్ల రజనీకాంత్, 2. పెరుమాళ్ల ప్రకాష్, 3. పోతుల నవీన్, 4. బూక్య భువనేష్ 5. బర్మావత్ గురుచరణ్, 6. దాసరి వినయ్ 7. ఏపూరి సందీప్, 8. ఏపూరి వెంకటేశ్, 9. ఇమ్రాన్ నిందితులు పెరుమాళ్ల రజనీకాంత్, పోతుల నవీన్‌లు ఒకే గ్రామానికి చెందిన వారు. గతంలో పెరుమాళ్ల రజనీకాంత్ హైదరాబాద్‌లో పని చేసినప్పుడు అతడికి కోదాడ బాలాజీ నగర్‌కి చెందిన బూక్య భువనేష్, బర్మావత్ గురుచరణ్, దాసరి వినయ్, ఇమ్రాన్ లు పరిచయం అయినారు. పెరుమాళ్ల రజనీకాంత్ కి హైదరాబాద్‌లో ఇంటర్ చదివే రోజుల్లో గంజాయి అలవాటు అయింది. ఆ తరువాత ఇంటికి పెరిక కొండారం తిరగి వచ్చిన తరువాత గంజాయి ఎక్కడ దొరకనందున వైజాగ్ సమీపంలోని అరకు వ్యాలీకి వెళ్లి అక్కడ గంజాయిని తక్కువ రేట్‌కి కొని కొంత బాగం త్రాగతానికి ఉంచుకొని మిగిలినది ఎక్కువ రేటుకి అమ్మి లాభపడుతున్నాడు. అందులో భాగంగా పోతుల నవీన్, బర్మావత్ గురుచరణ్, ఇమ్రాన్‌లు గంజాయి కావాలనే వారి కోరిక మేరకు పెరుమాళ్ల రజనీకాంత్, పెరుమాళ్ల ప్రకాష్ బైక్ మీద 22.12.2022 రోజు ఉదయం వైజాగ్‌కి వెళ్లి అక్కడ ఒక గుర్తు తెలియన వ్యక్తి దగ్గర కిలో గంజాయిని రూ.3,500 చొప్పున మొత్తం 16 కిలోల గంజాయిని రూ.56,000 కి కొని బైక్ మీద వస్తూ పోతుల నవీన్, దాసరి వినయ్, ఇమ్రాన్ ని కోదాడలోని శ్రీరంగాపురం దగ్గరకు రమ్మని చెప్పగా ఇమ్రాన్ తాను అందుబాటులో లేని అని చెప్పి ఏపూరి సందీప్, ఏపూరి వెంకటేష్‌లను పంపినాడు. పెరుమాళ్ల రజనీకాంత్, పెరుమాళ్ల ప్రకాష్ బైద్ మీద 28.12.2022 ఉదయం 8.30 గంటలకు కోదాడలోని శ్రీరంగాపురం బైపాస్ దగ్గరకు వచ్చి పోతుల నవీన్, ఏపూరి వెంకటేశ్ లకు గంజాయిని అమ్మి బయలుదేరుతుండగా కోదాడ టౌన్ ఎస్ఐ ఎం. రాజాంనేయులు, సిబ్బంది పెట్రోలింగ్‌లో భాగంగా వెళ్లి అదుపులోకి తీసుకొని విచారించగా వారు తమ నేరం ఒప్పుకున్నారు. అనంతరం తహసీల్దార్ జె. శ్రీనివాస్‌శర్మ, కోదాడ టౌన్ యస్.ఐ ఎం రామాంజనేయులు సంయుక్తంగా పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి మొత్తం 16కిలోల నిషేదిత గంజాయిని, 5 బైకులు, 6మొబైల్ ఫోన్‌లను స్వాదీనం చేసుకోవడం జరిగినది. ఇమ్రాన్ పరారీలో ఉన్నాడు. నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరు పరుచబడును. ఇట్టి కేసును చేదించి నిందుతులను పట్టుబడి చేసుకోవడములో చాకచక్యత ప్రదర్శించిన కోదాడ టౌన్ సీఐ శివ శంకర్, కోదాడ పట్టణ ఎస్ఐ ఎం. రామాంజనేయులు, సిబ్బందిలను జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, కోదాడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి అభినందించడం జరిగింది.

# ఫ్లైఓవర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: కేంద్ర మంత్రి

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

పట్టణంలోని పానగల్ బైపాస్ రోడ్డు నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర మంత్రి మంగళనాథ్ పాండే అధికారులను ఆదేశించారు. నకిరేకల్ నుండి నల్లగొండ మీదుగా నాగార్జునసాగర్ వైపు వెళ్తున్న ఆయన బుధవారం సదరు ఫ్లై ఓవర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో భారీ వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు కేంద్ర మంత్రికి ఘన స్వాగ తం పలికారు. అనంతరం బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ శక్తి కేంద్ర ఇంచార్జిలు, ఆపై స్థాయి భాద్యత గల నాయకులతో కేంద్ర మంత్రి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, దాసోజు యాదగిరిచారి, నూకల వెంకట్‌రెడ్డి, పాలకూరి రవిగౌడ్, నాగం వర్షిత్‌రెడ్డి, పోతేపాక సాంబయ్య, దాయం భూపాల్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చాల పదాధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఆరు పేపర్లు

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించాలని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వం సంస్కరణలకు శ్రీకారం చుట్టి అమలులోకి తీసుకువచ్చింది. ఒక్కొక్క సబ్జెక్టులో పరీక్షలకు 80 మార్కులు, ఫార్మేట్ అసెస్‌మెంట్‌కు 20 మార్కులు కేటాయిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సైన్స్ పేపర్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం రెండు పరీక్షలు ఒకటే రోజు నిర్వహించి సగం సగం మార్కులు కేటాయించారు. 2023 ఏప్రిల్ 3 నుండి 11 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. నూరు శాతం సిలబస్‌తో పరీక్షలు నిర్వహించేలా నిర్ణయించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. సైన్స్ పేపర్ మాత్రం ఉదయం 9:30 గంటల నుండి 12:50 గంటల వరకు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3న తెలుగు, 4న హిందీ, 6న ఇంగ్లీష్, 8న గణితం, 10న సామాన్యశాస్త్రం, 11న సాంఘిక శాస్త్రం పరీక్షలు నిర్వహించేలా షెడ్యూలు విడుదల చేశారు. ప్రతి పరీక్ష నిర్వహణ సమయం 3 గంటలు. సైన్స్ పరీక్షకు మాత్రం 3:20 గంటలు కేటాయించారు. విద్యాశాఖ ప్రతిపాదన మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను కొనసాగించాలని, విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు.

# జనవరి 4న యువజనోత్సవ పోటీలు

(మొదటి పేజీ తరువాయి..)

పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలో ప్రతీ అంశంలోని విజేతలను నిర్ణయించి మొదటి స్థానం పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే జనవరి 4వ తేదిన ఉదయం 9 గంటలకు భువనగిరి ఖిల్లా వద్ద పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొను యువతీ యువకులకు వయస్సు పోటీ నిర్వహించు తేదినాటికి 15 సంవత్సరాలు పూర్తికాబడి నుండి 29 సంవత్సరాల లోపు కలిగి ఉండాలి. ఫోక్ డాన్స్‌లో రికార్డ్ చేయబడిన క్యాసెట్లు గాని, పెన్‌డ్రైవ్‌లుగాని అనుమతించబడవు. వారులైవ్‌గా ప్రదర్శించవలసి ఉంటుంది. ఫోక్ డాన్స్ గ్రూప్‌నకు 15 నిమిషాలు, ఫోక్‌సాంగ్స్‌కు 7 నిమిషాలు గరిష్టంగా అనుమతించబడును. పోటీలలో తుది నిర్ణయం యువజన సర్వీసుల శాఖచే నియమించబడిన న్యాయ నిర్ణేతలు నిర్ణయిస్తారు. దీనికి పోటీలలో పాల్గొనువారు కట్టుబడి ఉండవలెను. ఇట్టి నిర్ణయాలకు బద్దులైనవారు మాత్రమే పోటీలలో సంబందిత అంశాలలో పాల్గొనవలెను. సంబందిత అంశాలలో పాల్గొనే యువతీ,యువకులు తమ ఎంట్రీలను తెల్లకాగితంపై వ్రాసి వారి బయోడేటాను లేక పైన తెలుపబడిన సంబందిత సాంస్కృతిక కార్యక్రమం జరుగు స్థలం వద్ద దరఖాస్తుల ఎంట్రీ కౌంటర్‌ల వద్ద తమ బయోడేటాలను పూర్తిస్థాయిలో నింపి ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ఆసక్తిగల యువతీ,యువకులు, కళాకారులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీలలో పాల్గొనాలని, ఇతర సమాచారం నిమిత్తం 8309992451 నెంబరును సంప్రదించాలని ప్రకటనలో తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెవడమే లక్ష్యం

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

*ఆలేరుటౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకుల నిర్వహించారు. అనంతరం అయిలయ్య మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ 138 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల కోసం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీ స్థాపనలో భాగంగా బ్రిటిష్ వారిని తరిమికొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. అనంతరం సినియర్ కాంగ్రెస్ నాయకులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ ఎంఎ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు



రాజు, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, నీలం వెంకటస్వామి, అంగడి ఆంజనేయులు, కుల్ల నర్సింహులు, బంద్రు జహంగీర్, కర్రే అజయ్, కలకుంట్ల లోకేష్, నరేష్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుల చివరి తేదీని పొడగించాలి

*పెన్‌పహాడ్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో డబల్ బెడ్ రూం ఇండ్ల కొరకు విధించిన దరఖాస్తుల చివరి గడువును పొడిగించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య రెవిన్యూ అధికారులను కోరారు. బుధవారం చీదెల్ల గ్రామపార్టీ శాఖ సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో నిర్మించిన 125 డబల్ బెడ్ రూం ఇండ్లకు అప్లై చేసుకొనుటకు చివరి తేదీని ఈ నెల 31 వరకు రెవిన్యూ అధికారులు విధించుట వలన నిజమైన లబ్దిదారులు ఇంకా మీ సేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారని, కొంతమందికి రేషన్ కార్డులు లేక, కొంత మందికి ఓటర్ గుర్తింపు కార్డులు లేక, ఆదార్‌కార్డులో తప్పులు ఉండుట వలన, ఆధాయ, కుల, ధృవీకరణ పత్రాల కొరకు అప్లై చేసుకోలేక పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే చివరి తేదీని పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగితే పార్టీ తరుపున వారి పక్షాన నికరంగా నిలబడి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీద రాములు, పిచ్చయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా

## బీర్ల అయిలయ్య



*ఆలేరుటౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

ఊపిరి ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోను కొనసాగుతా అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లా డుతూ నేను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోను ఉన్నానని నాపైన టీవీలో పార్టీ మారుతుండని దుష్ప్రచారం చేస్తున్నారని, పార్టీ నమ్మకంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పదవి అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, దయచేసి ఎవరు కూడా నమ్మకూడదు నేనొక బహుజన బిడ్డనని నన్ను ఇబ్బందులకు గురి చేయాలని కొంతమంది నేనంటే గిట్టని వారు దుష్ప్రచారం చేస్తన్నారని పార్టీ మారేది లేదు అన్నారు. ఈ అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంద మాల అశోక్, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, మండల అద్యక్షులు కంద్రాజ్ వెంకటేష్వర్లు రాజు, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నాగారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*



నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్వంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు తుడుసు లింగయ్య జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన పార్టీ అని, రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నబోయిన వెంకటబిక్షం, నాతి వీరమల్లు, పిఎసిఎస్ డైరెకటర్ ఇంద్రసేనారెడ్డి, రావుల సత్తయ్య, కడారి సోమయ్య, షేక్ వలి, దశరథ, సోమయ్య, వెంకట్‌రెడ్డి, నాగరాజు, శ్రీను, పల్లెపాక శ్రీను, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి అవార్డు గ్రహీత కోనేటి వెంకన్న

*అర్వపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కోనేటి వెంకన్నకు హైదరాబాద్ రవీంద్రభారతిలో పద్మావతి డిజేబుల్ ఇన్స్టిట్యూట్ ఫౌండర్ డాక్టర్ పి. పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో స్ఫూర్తి అవార్డు 2022 అందజేశారు. ఆల్ ఇండియా పుట్టు వికలాంగుల సంఘం స్థాపించి దివ్యాంగుల హకునకల కోసం పోరాటం చేస్తున్నందుకు గాను అవార్డుని ఇచ్చినట్లు తెలిపారు. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ ఖాశ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కొత్త కృష్ణవేణి శ్రీనివాస్, నటుడు జేఎల్ శ్రీనివాస్, దైవాజ్ఞ శర్మ, కిరణ్, శ్రీనివాస్, ఎల్లయ్య, మాదవి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేత

*నాగారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*



నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మురగుండ్ల ఎల్లేష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం నాగారం మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం సిఐటీయు అనుబంద సంఘం ఆధ్వర్యంలో 23వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాగారం మండల అధ్యక్షులు అనంతుల మల్లయ్య, పాపయ్య, సైదులు, సోమయ్య, ఐలయ్య, గోపాల్, శ్రీను, అంజయ్య, బిక్షం, దనంజయ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూల నాయకత్వంలో నాడు అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందన్నారు. సా ్వతంత్ర్యం అనంతరం దేశం అభివృద్ధి బాటలో నడిచేందుకు దేశంలో ఎక్కడా ప్రాజెక్టులు కట్టిన పరిశ్రమలు పెట్టినా బ్యాంకులను జాతీయం చేసిన రైతులకు సాగునీరు అందించి దేశాన్ని ప్రగతి బాటులో నడిచేందుకు తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మతతత్వంతో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రాంతీయతత్వంతో రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ నాయకులు కత్తుల కోటి, మందడి శ్రీనివాస్‌రెడ్డి, పెరిక వెంకటేశ్వర్లు, భాషపాక విజయ్, జూలకంటి సైదిరెడ్డి, జానీ యాదవ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, గాదరి రవి, చింతపల్లి బాలకృష్ణ, వడ్డేపల్లి కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే వేముల ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన దొడ్డి రాకేష్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో, బోయగుబ్బ గ్రామానికి చెందిన బాజ నర్సింహా రైలు ప్రమాదంలో ఇటీవల మృతి చెందారు. బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం ఆయా గ్రామాల్లోని మృతుల నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఉపసర్పంచ్ ఆవుల రమేష్, నాయకులు తెల్సూరి సైదులు, నీలకంతం నరేష్, ఏర్పుల సైదులు, ఆది లింగస్వామి, నకిరేకంటి పాండు, గండమల్ల లక్ష్మయ్య, గండమల్ల భీమార్జున్, ఆవుల సుందర్, వలిగొండ నారాయణ, రాజశివ, శిరస్సు రవి, దొడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి.పిసిసి రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యోద్యమం నాటి నుంచి నేటి వరకు అనేక త్యాగాలతో కాంగ్రెస్ పార్టీ దేశంలోనే ఆద్యవంతమైన పాలన సాగించిందన్నారు. సోనియా సహసోపేతమైన నిర్ణయంతోనే నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇదే లక్ష్యంతో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకయులు బోయ రామచంద్రం, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, ఊదరి శ్యామ్, ఎస్‌కె.జానీబాబు, గడ్డం రఘుపతి, శ్రీను తదితరులున్నారు.

## గుజ్జ ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు దాతలు మందుకు రావడం అభినందనీయమని సర్పంచు మైలా యాదవరెడ్డి, మండల నోడల్ అదికారి హన్మంతులు అన్నారు. గుజ్జ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ దక్కన్ డా॥సుజాత సమకూర్చిన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్‌ను బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వారు అందజేశారు. కాగా పాఠశాల అభివృద్ధి కోసం, పాఠశాల విద్యార్డులకు తమవంతు సహాక సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ ఆఫ్ దక్కన్ వారికి పాఠశాల యాజమాన్యం, పిల్లల పక్షాన ప్రధానోపాధ్యాయులు చొల్లేటి శ్రావణ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బతుకమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు శేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు దేవేందర్, యూసుఫ్ తదితరులున్నారు.

## కార్మిక సంఘ జెండా ఆవిష్కరణ

*నడిగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 29 నుండి 31 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం మండల కేంద్రమైన నడిగూడెంలో జెండాను ఆవిష్కరించారు. ఆ సంఘం మండల కార్యదర్శి ఎస్‌కె సయ్యద్ హుస్సేన్ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఉద్యమిస్తామన్నారు. అర్హులైన వ్యవసాయ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభలు విజయవంతం చేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, రంగాచారి, జనార్ధన్, కోటయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా తంగడపల్లికి చెందిన అయ్యప్ప మాల ధరించిన భక్తులు తోటి అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ప్రదాన కార్యదర్శి చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, కందుల వెంకటేశం, పందుల రాజేష్, పెద్దగోని రమేష్, ఆలె నాగరాజు, రాము, గోశిక రాజేందర్, ఉప్పు ఆంజనేయులు, నిమ్మల అచ్చయ్య, బల్కె నర్సింహా,కిరణ్, శివకృష్ణ, భరత్, ధర్మేందర్, సుక్క సుదర్శన్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, మెండె మల్లేశం, ఉష్కాగుల నాగరాజు, బోరెం శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పస్తం వంశీ, దొడ్డి గణేష్ ఆలయ అర్చకులు ఓకాంశశాస్త్రి తదితరులున్నారు.



**బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం 47వ రోజు డా॥సుమన్ కల్యాణ్-జ్యోతి, డా॥శ్రావణ్‌కుమార్-ఉమారాణిల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, సుంకరి జంగయ్య, జోర్న నాగేష్, దేశగోని రాజు, ఐతగోని శ్రీను, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బొమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఎర్రసాని శేఖర్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ ట్రస్మా పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక చర్లపల్లి విపస్య స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పట్టణ స్థాయిలో క్రీడలు నిర్వహించడం, అదే విధంగా ఇలాంటి ఆటల పోటీల వలన విద్యార్థుల్లో మానసిక, శారీరక అభివృద్ధి జరిగి చదువు పట్ల ఆసర్తి పెంచుకుంటారని, దాని వల్ల పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. అదే విధంగా క్రీడలు నిర్వహిస్తున్న ట్రస్మా గేమ్స్ ఆర్గనైజింగ్ కమిటీని అభినందించారు. డీఈవో భిక్షపతి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఐక్యంగా ఈ క్రీడలు నిర్వహించుకోవడం చాలా అభినందనీయమన్నారు. అదే విధంగా విద్యార్థులు చదువులో కూడా రాణించడం కోసం ఈ క్రీడలు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్, బిజెపి ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, కొలనుపాక రవికుమార్, గేమ్స్ కోకన్వీనర్ ముక్కామల రామ్మోహన్, అలుగుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి, గానుతుల సత్యనారాయణరెడ్డి, పోలోజు నాగేందర్, జానారెడ్డి, బిజ్జు జోసెఫ్, ఫయాజ్, గణేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళికి నివాళులర్పించిన మాజీ సీఎల్‌పీ నేత జానా

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 28:*



సీనియర్ మాజీ జర్నలిస్ట్, హాలియా మున్సిపాలిటీ మూడవ వార్డుకు చెందిన కుక్కడాల చంద్రమౌళి ఇటీవల మృతి చెందడంతో అయన చిత్రపటానికి మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేసి చంద్రమౌళి సోదరుడు కుక్కడాల అంజనేయులుకు మనోధైర్యాన్ని కల్పించారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కాకునూరి నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రరెడ్డి, పొదిల కృష్ణ, వెంపటి శ్రీనివాస్, బొంగరాల ఏసురాజు, గడ్డం రమణయ్య, నామని సుధాకర్, నామని అనంద్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పాఠశాల క్రీడల సెక్రటరీకి ఘన సన్మానం

*మునగాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి ఆజంబాబా జిల్లా స్థాయి పాఠశాల క్రీడల కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా బుధవారం ఆయనను పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు డి, సీతారామరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారు క్రీడల్లో రాణించే విధంగా శిక్షణ కల్పించాలన్నారు. జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్, జ్యోతి, విద్యాభవాని, జాఫర్, రాజేంద్రప్రసాద్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఖాతాల్లో రైతుబంధు పడడం హర్షణీయం

*పాలకవీడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

రైతుల ఖాతాల్లో రైతుబంధు పడడం పట్ల రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు మలమంటి దర్గారావు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతే రాజు అనే మాటకు అర్ధం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమైందన్నారు. ఈ సీజన్‌లో సుమారు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ. 5 వేలు పెట్టుబడి సాయం అందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 10 విడతల్లో సుమారు రూ. 65 వేల కోట్లు తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయం అందించి తెలంగాణ రైతులకు కెసిఆర్ పెద్దన్న పా త్ర పోషిస్తున్నాడని కొనియాడారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 28 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా బుధవారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రాజీవ్‌భవన్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూలక వేణు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండా అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్తోనే దేశాభివృద్ధి అని, పార్టీ అభ్యర్థిగా ఎవరిని సూచిస్తే వారి గెలుపుకు కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ అన్నారు. మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్‌అర్) మాట్లాడుతూ 70ఏళ్ల పాలనలో ఎన్నో ప్రాజెక్టులను కట్టిందని, బ్యాంకులను జాతీయకరణ చేస్తే బిజెపి అన్ని ప్రైవేట్‌పరంగా చేస్తుందన్నారు. మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు చేసిన త్యాగాలు ఈ దేశ ప్రజలు ఎప్పటికి మరిచ్చిపోరన్నారు.



ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చిరుమర్రి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైబెల్లీ, బకా రెడ్డి, బసవయ్య, యూసుఫ్,ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి,బండి యాదగిరిరెడ్డి,కొమ్ము శ్రీనివాస్, గంధం రామకృష్ణ,క్రికెటర్ జాని, లావూరి రవినాయక్, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, మంత్రాల రుణాల్‌రెడ్డి తో పాటు నాయకలు వెంకటేష్‌గౌడ్, గౌస్,ఇమ్రాన్,సలీం పాల్గొన్నారు.



**త్రిపురారం:** అకిలభారత కాంగ్రెస్ కమిటి 138వ అవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండల పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ జాతిసమైఖ్యత, సమగ్రత, లౌకికవాద లక్ష్యాలతో పనిచేసే కాంగ్రెస్ పార్టీ దేశానికి సుస్థిర పాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోపగాని శ్రీనివాస్, అలంపల్లి జానయ్య,

## తోపుడు బండ్లతో..ప్రజలకు ఇబ్బందులు

### -మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త*

రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన తోపుడు బండ్లతో పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన స్ట్రీట్ వెండర్స్ సమావేశానికి చైర్మన్ హాజరై మాట్లాడుతూ చిరు వ్యాపారులు పట్టణంలో విచ్చలవిడిగా తోపుడు బండ్లు ఏర్పాటు చేసి నిలుపుతున్నారని, చెత్త వ్యర్థాలను రోడ్లపైన పారవేస్తున్నారన్నారు. వీటి వల్ల పట్టణ ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, పాఠశాలలు మూసివేసిన తర్వాత స్కూల్ పిల్లలు సాగర్‌రోడ్డులో ప్రయాణిస్తున్న సమయంలో తోపుడు బండ్ల కారణంగా రద్దీతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాగే పిఎం స్వానిధి పథకం కింద తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు. రుణాల చెల్లింపు కోసం మున్సిపాలిటీ నుండి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బ్యాంకర్స్‌కు



సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, ఎఎస్‌ఐలు మాన్‌సింగ్, చంద్రయ్య, మున్సిపల్ ఎస్‌ఐ వెంకటరమణ, టిపిఎస్ అక్బర్, న్యాయవాది కొంక వెంకన్న, బ్యాంక్ అఫీసర్లు హరికృష్ణ, మహేష్, మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓలు మామిడాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,సిఎల్‌అర్‌పి పార్వతి, టిఎల్‌ఎఫ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో వివక్షతను విడనాడాలి



*మాడ్గులపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

మాడ్గులపల్లి మండల కేంద్రంలోని 6వ వార్డులో సీసీరోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికి ఇప్పటి వరకు ఎందుకు వేయడం లేదని తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇన్‌చార్జీ పుల్లెంల సతీష్ స్థానిక ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు. బుధవారం స్థానిక యువకులతో కలిసి ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ఉన్నటువంటి మాడ్గులపల్లి గ్రామపంచాయతీ 6వ వార్డులో సీసీరోడ్డు ఏర్పాటు చేయాలని అనేకసార్లు గ్రామసభలో ప్రస్తావించి తీర్మానం చేసినప్పటికి పట్టించుకోకపోవడం సరైనది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పద్దతిని మార్చుకుని వివక్షతకు తావులేకుండా గ్రామంలోని అన్ని వీధుల్లో సీసీరోడ్లు వేయాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ బిఆర్‌ఎస్ పార్టీలకు, నాయకులకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు వెంకన్న, దర్శనంకుమార్, రాంమూర్తి, రంజిత్, సంపత్, చందు, చంటి, సంతు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సమావేశానికి అధిక సంఖ్యలో తరలిరావాలి



*పెద్దవూర, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి కార్యకర్తలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10గంటలకు రాఘవేంద్ర పంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు శ్రీకుందూరు జానారెడ్డి, కర్నాటి లింగారెడ్డి, జైవీర్‌రెడ్డి హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరూ సమావేశానికి హాజరు కావాలని కోరారు. అనంతరం పెద్దవూర మండల కేంద్రంలో 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు కిలారి మురళియాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వూరె వెంకన్న, కోట అంజి, యుజవన కాంగ్రెస్ నాయకులు రంజాన్, సలీం, శేఖర్, రమేష్, చిన్ని, లక్ష్మయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రిక అవిష్కరణ



*త్రిపురారం,డిసెంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి దైద శ్రీను అన్నారు. బుధవారం మండలకేంద్రంలో మహాసభల గోడపత్రికను కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సైదులుతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 29,30,31న ఖమ్మంలో జరిగే సంఘం రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వల్లపు వెంకటయ్య, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు దైద జానకమ్మ,మైనం నాగయ్య, వల్లపుదాస్ హుసేన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



*మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 28 ప్రభాతవార్త*

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల 29 నుండి 31 వరకు జరుగుతున్నాయని, 29న ఖమ్మం పట్టణంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు అకిలభారత కిసాన్‌సభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ ముఖ్యఅతిధిగా హాజరవుతారన్నారు. సంపదను సృష్టించే రైతులు, రైతు కూలీలకు గిట్టుబాటు ధర, కూలి దొరకక తీవ్ర అర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వారి సమస్యలపై మహాసభలో సుదీర్ఘ చర్చ చేసి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామన్నారు. బహిరంగ సభకు వ్యవసాయ కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబీ్బకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు మూడావత్ రవినాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, మంగారెడ్డి , పరుశురాములు, రొండి శ్రీనివాస్, పతాని శ్రీనివాస్, సంపత్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఖాతాల్లో రైతుబంధు పడడం హార్షణీయం

*పాలకవీడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

రైతుల ఖాతాల్లో రైతుబంధు పడడం పట్ల రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు మలమంటి దర్గారావు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతే రాజు అనే మాటకు అర్థం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమైందన్నారు. ఈ సీజన్‌లో సుమారు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ. 5 వేలు పెట్టుబడి సాయం అందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 10 విడతల్లో సుమారు రూ. 65 వేల కోట్లు తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయం అందించి తెలంగాణ రైతులకు కెసిఆర్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నాడని కొనియాడారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



*కోదాడ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

జనవరి 1న జరగబోవు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని టిపిసిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జాతీయ రహదారి పక్కన కొమరబండలో గల రాజీవ్ ప్రాంగణంలో జనవరి 1న జరగబోవు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమం విజయవంతం చేయుటకై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చింతలపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు కక్రి సుబ్బారావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, నాయకులు పాలూరి సత్యనారాయణ, కాంపాటి శ్రీను, బాల్‌రెడ్డి, బాగ్దాద్, బాజాన్, గులాం ఎస్‌దాని, దాదావలి, బాబా, దావల్, ముస్తఫా, అలీ, మస్తాన్, సిహెచ్. బ్రహ్మం పాల్గొన్నారు.

## సహోద్యోగుల వితరణ

*త్రిపురారం,డిసెంబర్ 28 ప్రభాతవార్త*

మండలంలోని రాగడప గ్రామంలో ఇటీవల డిసిఎం ప్రమాదంలో మృతి చెందిన అద్దంకి ఉమాదేవి కుటుంబానికి సహోద్యోగులు రూ.20వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. మృతురాలు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసేదని, అమెతో కలిసిన పనిచేస్తున్న ఉద్యోగులు మానవతాదృక్పధంతో అర్థికసహాయం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవూరి కోటయ్య, కలకొండ వెంకటేశ్వర్లు, చిన్నబిక్షం, నాగయ్య,

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*హుజూర్‌నగర్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎ. ఒ.హుమ్ నాయకత్వంలో ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్ధార్ వల్లభాయ్ పటేల్, లాల్‌బహుదూర్‌శాస్త్రి, సరోజినీనాయుడు, మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్, ఇందిరాగాంధీ లాంటి ఎందరో గొప్ప నాయకులు పార్టీ నిర్మాణంలో వారి జీవితాలను త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చే విషయంలో ఎన్నో పోరాటాలు కనబరిచారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సోనియాగాంధీ నాయకత్వంలో తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, అటువంటి చరిత్ర కలిగిన పార్టీలో మనం అందరం సభ్యులుగా ఉండటం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న, పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, అల్లం ప్రభాకర్‌రెడ్డి, కోతి సంపత్‌రెడ్డి, అజీజ్‌పాషా, జక్కుల మల్లయ్య, బాచిమంచి గిరిబాబు, యోహాన్, చంద్రశేఖర్, రవీందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*దామరచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త*

దామరచర్ల మండలకేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండలపార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ జెండా ఆవిష్కరణ జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య సంగ్రామం నుంచి అనేక పోరాటాల చరిత్ర కాంగ్రెస్‌ది అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం గరీబీ హటావో అంటూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం జరిపి రానున్న కాలంలో ప్రభుత్వంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బంటు కిరణ్, మాలోతు జనార్ధన్, వెంకటేశ్వర్లు, కొమ్ము దాసు, బత్తుల శ్రీనివాస్, ఆలంపల్లి వసంతకుమార్, శివచరణ్‌నాయక్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఖాదర్, ఎండి.సద్దాం తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా లక్ష కుంకుమార్చన

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీవేణుగోపాల సీతారామ చంద్రస్వామివారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం లక్ష కుంకుమార్చన కన్నుల పండువగా నిర్వహించారు. ప్రాతః కాలార్చన భక్తులు గోత్ర నామాలతో ప్రారంభించి విష్ణు సహస్రనామార్చన, గోదా, రామానుజ అష్టోత్తరాలు జరిగాయి. తిరుప్పావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. స్థానిక భక్తులు పూరె శ్రీనివాస్ వసంత దంపతుల ఇంటి వద్ద నుండి లక్ష కుంకుమను ఊరేగింపుగా మేళ తాళాలతో గీతా గోవిందం భజన మండలివారి కీర్తనలతో దేవాలయానికి తీసుకువచ్చారు. 10 మంది అర్చకులు అమ్మ వారికి, స్వామివారికి సమర్పించగా పది మంది రుత్వికులు శ్రీరంగనాయకి సహస్రనామావళిని చేశారు. ఈ కార్యక్రమంలో భాగవత భక్తమండలి మహిళలు గర్రె భారతమ్మ, వంకాయల పద్మ, పశ్య పిచ్చమ్మ, రమేష్, కామిశెట్టి నందయ్య, అర్చకులు, స్థానాచార్యులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# రైతుబంధు డబ్బులు అప్పు కింద జమ చేసుకోవడం మానుకోవాలి



*దామరచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త*

ప్రభుత్వం రైతులకు వ్యవసాయం సాయంగా అందించే రైతుబంధు నిధులను అప్పు కింద జమ వేసుకోవడం అన్యాయమని సిపిఎం నాయకులు మాలోతు వినోద్‌నాయక్, దయానంద్‌లు అన్నారు. బుధవారం స్థానిక బ్యాంకులలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పెట్టుబడికి సహాయంగా రైతుబంధు పేరిట ఆర్థిక సహాయం అందజేస్తుండగా బ్యాంక్ వారు పాత అప్పుల కింద వాటిని జమ చేసుకోవడం, అకౌంట్‌ను హోల్డ్‌లో పెట్టడం చేస్తున్నారని, గత రెండు విడతలుగా ఇదేవిధంగా చేయడం వలన పెట్టుబడికి డబ్బులు లేక రైతాంగం అప్పులపాలు కావలసిన దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం రైతులకు నేరుగా రైతుబంధు నిధులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, ఎర్రానాయక్, సుభానీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి

*కోదాడ టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూల నాయకత్వంలో నాడు అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశం అభివృద్ధి బాటలో నడిచేందుకు దేశంలో ఎక్కడా ప్రాజెక్టులు కట్టిన పరిశ్రమలు పెట్టినా బ్యాంకులను జాతీయం చేసిన రైతులకు సాగునీరు అందించి దేశాన్ని ప్రగతి బాటులో నడిచేందుకు తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మతతత్వంతో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రాంతీయతత్వంతో రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చింతలపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు కర్రి సుబ్బారావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, నాయకులు పాలూరి సత్యనారాయణ, కాంపాటి శ్రీను, బాల్‌రెడ్డి, బాగ్దాద్, బాజాన్, గులాం ఎస్‌దాని, దాదావలి, బాబా, దావల్, ముస్తఫా, అలీ, మస్తాన్, సిహెచ్. బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన వేమూరికి ఘన సన్మానం



*మునగాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా బుధవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఇంచార్జి సర్పంచ్ కారింగుల నాగమణి సైదులు ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి సైదులు మాట్లాడుతూ డాక్టర్ వేమూరి సత్యనారాయణ సామాజిక సేవలు అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆయన డాక్టరేట్ పొంది ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజసేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లి పద్మ, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మ చిన్నవెంకన్న, ప్రధాన కార్యదర్శి కారంగుల సైదులు, కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది రామకృష్ణ, కోటయ్య, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తున్న ప్రభుత్వం



*నడిగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. బుధవారం కరివిరాల మోడల్ స్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పౌష్టికాహారాన్ని అందించినప్పుడే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమానికై గురుకుల పాఠశాలలను ప్రారంభించి వారి అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. మధ్యాహ్న భోజన మెను సక్రమంగా అందిస్తున్నారా లేదా అనే విషయమై తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కైగూరు కృష్ణ, సిఆర్‌పి గోవర్ధన్, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, సుభాషిణి, రామకృష్ణ, శ్రీనివాస్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘ జెండా ఆవిష్కరణ



*నడిగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 29 నుండి 31 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం మండల కేంద్రమైన నడిగూడెంలో జెండాను ఆవిష్కరించారు. ఆ సంఘం మండల కార్యదర్శి ఎస్‌కె సయ్యద్ హుస్సేన్ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఉద్యమిస్తామన్నారు. అర్హులైన వ్యవసాయ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభలు

## 26 నుండి జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు

*పాలకవీడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గా గ్రామపంచాయితీ పరిధిలోని జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలు జనవరి 26, 27, 28 తేదీలలో నిర్వహిస్తున్నట్లు వక్ఫ్‌బోర్డు అధికారులు తెలిపారు. సర్వమత సమ్మేళనంగా కులమతాలకతీతంగా మతసామరస్యానికి ప్రతీకగా జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

జనవరి 1న జరగబోవు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని టిపిసిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జాతీయ రహదారి పక్కన కొమరబండలో గల రాజీవ్ ప్రాంగణంలో జనవరి 1న జరగబోవు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమం విజయవంతం చేయుటకై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ వైస్ చైర మ్మన్ చింతలపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు



కర్రి సుబ్బారావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, నాయకులు పాలూరి సత్యనారాయణ, కాంపాటి శ్రీను, బాల్‌రెడ్డి, బాగ్దాద్, బాజాన్, గులాం ఎస్‌దాని, దాదావలి, బాబా, దావల్, ముస్తఫా, అలీ, మస్తాన్, సిహెచ్. బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను జయప్రదం చేయాలి

*కోదాడ టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

నేడు ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్టగణుపుల ముత్యాలు అన్నారు. బుధవారం రాజీవ్‌నగర్‌లో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలతో మాట్లాడుతూ ఖమ్మంలో లక్షలాది మందితో గొప్ప బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. ఈ బహిరంగ సభకు ప్రజా సంఘాల నాయకులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఇంటికో మనిషి, ఊరికో బండి కదలిరావాలని



పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెరుగుతున్న ధరలకనుగుణంగా కూలీ రేట్లు పెరగాలని, ఉపాధి కూలీలకు సంవత్సరంలో 120 రోజులు పనులు కల్పించాలని చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారదాసు శ్రీనివాస్, సత్యనారాయణ, సైదులు, రంగమ్మ, భవాని, బాజీ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం

*కోదాడ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



బిఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం లభిస్తుందని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు షేక్ అజహర్, బిసి నాయకులు గుండ్ల మదన్‌గౌడ్‌లు తమ అనుచరులతో కలిసి పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని బిఎస్పీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమ క్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ బిసి, ఎసీ ్స, ఎస్టీ, మైనార్టీలను జెండాలు మోసే కార్యకర్తలుగా, కూలీలుగా అన్ని పార్టీలు చూశాయన్నారు. బహుజన సమాజ్ పార్టీ సమసమాజ నిర్మాణం కోసం పోరాడుతుందన్నారు. రాజ్యాధికారం కోసం బిఎస్పీలో పోరాడాలన్నారు. పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో బిఎస్పీ రోజు రోజుకు బలపడుతుందన్నారు. రాబోవు రోజుల్లో కోదాడలో బిఎస్పీ జెండా ఎగురవేస్తామన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

# ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు

*నడిగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

మండలంలోని పలు ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు కొనసాగుతున్నాయి. స్థానిక శ్రీ కోదండరామస్వామి, వేణుగోపాలపురం, సిరి పురం, రత్నవరం గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్య క్రమాలు నిర్వహించారు. భక్తులు వేకువజామున ఆలయాలను సందర్శించి అభిషేకాలు, తిరుప్పావై కార్యక్రమాల్లో పాల్గొని గోదాదేవి కృపకు పాత్రులవు తున్నారు. జనవరి 14న గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస వేడుకలు ముగియనున్నాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# వ్యకాస రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మునగాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



ఈ నెల 29 నుండి 31 వరకు ఖమ్మం పట్టణంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంక టేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వామపక్షాల సహకారంతో యుపిఎ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రోజు రోజుకు నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉపాధి హామీ కూలీ రోజుకు రూ. 235 ఇస్తుంటే కేరళలో రోజుకు రూ. 640 ఇస్తుందని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. గ్రామాల్లో ఉన్న వ్యవసాయ కార్మికులు, ప్రజలు ఇంటికో మనిషి, ఊరికో బండి లక్షలాదిగా కదిలి రావాలని పిలుపునిచా ్చరు.

# జిల్లా స్థాయి పాఠశాల క్రీడల సెక్రటరీకి ఘన సన్మానం

*మునగాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి ఆజంబాబా జిల్లా స్థాయి పాఠశాల క్రీడల కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా బుధవారం ఆయనను పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు డి, సీతారామరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారు క్రీడల్లో రాణించే విధంగా శిక్షణ కల్పించాలన్నారు. జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్, జ్యోతి, విద్యాభవాని, జాఫర్, రాజేంద్రప్రసాద్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు రైల్వేస్టేషన్‌కు వసతులు కల్పించాలి

*ఆలేరుటౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణంలో ఉన్న రైల్వే స్టేషన్‌కి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ రైల్వే స్టేషన్ వసతుల కమిటీ, రైల్వే బోర్డు డైరెక్టర్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన సందర్భంగా బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు వడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు రైల్వే స్టేషన్‌లో ప్రయానికులకు కోచ్ పోజీషియనన బోర్డు, సీఆర్పీఎప్, ఆర్టీఆర్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేయాలని కోరారు. రైల్వే స్టేషన్‌కు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఫుట్ ఓవర్ ఎక్స్టెన్షన్తో పాటు వైఫై కనెక్షన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు జహింగిర్, దూసరి రాఘవేంద్ర, అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, వీరేశం, సముద్రాల కల్పన, బందెల సుభాష్, కిషన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**.... పిల్లి రామరాజుయాదవ్**

*కనగల్,28డిసెంబర్,ప్రభాతవార్త :*



కనగల్ మండలంలోని చర్ల గౌరారం గ్రామానికి చెందిన గనిపల్లి సుదాకర్ అనార్యోగంతో మరణించడంతో బిఆర్ఎస్ పాఈర్ట నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ , ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ ,8వ వార్డు కౌన్సిలర్ పల్లి రామరాజు యాదవ్ బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆకర్యక్రమంలో తెరాస రాష్ట్ర గ్రామ శాఖ అధ్యక్షుడు గెండెబోయిన ఉపేందర్, చిలకరాజు శ్రీను, వంగూరి నాంగేంద్ర బాబు, రవి, నవీన్, నాగరాజు, పరమేష్ , మల్లయ్య, కృష్ణయ్య, శంకర్, సురేష్, రాజు, నరేష్; ఆదిమల్ల శేఖర్, ధనుంజయ, ఎల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్టా కార్యక్రమాల నిర్వహణ

**...... జిల్లా ఎల్టా అధ్యక్షులు అబ్బాస్ అలీ**

*అడవిదేవులపల్లి,28డిసెంబర్,ప్రభాతవార్త:*



విద్యార్థులకు ఆంగ్లభాస పట్ల మక్కువ పెంచడానికి ఆంగ్ల భాషఅంటే భయాలను తగ్గించడానికి ఆత్మవిశ్వాసం పెంచడానికి ఎల్టాకార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని నల్లగొండ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అబ్బాస్ , జనరల్ సెక్రటరీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ , భారతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలలో 29న, మండల స్థాయిలో జనవరి 7న ,జిల్లా స్థాయిలో 22 జనవరి,13న రాష్ట్ర స్థాయిలో విజర్డ్, స్టోరీటెల్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలకు జిల్లా స్థాయిలో డిఈవో, మండల స్థాయిలో ఎంఈవోలు కన్వీనర్‌లుగా ఉంటారని ,దీనికి ఎల్టాకమిటిల సహకారం అందజేస్తామని వారు అన్నారు. ప్రభుత్వ లోకల్‌బాడి, కెజివిబి పాఠశాలల్లో చదివే 8,9తరగతుల విద్యార్థులకు ఈ పోటీలు తొలిసారిగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల పేర్లను, ఇతర వివరాలను నమోదు చేయడానికి ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లి దండ్రులు సహకరించాలని వారు కోరారు.

# కార్మికుల పక్షపాతి సిఎం కేసిఆర్

**-తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు కావడం లేదు**

**-కాంట్రాక్టు కార్మికులకు 30% పిఆర్‌సి అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్**

**-మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను 6000-రూ.ల నుండి 15000-లకు పెంచారు**

*సూర్యాపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*



సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ కెవి మున్సిపల్ యూనియన్‌లో పెద్దసంఖ్యలో చేరిన సూర్యాపేట మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా వుండేదని, 2014 తరువాత సిఎం కెసిఆర్ కాంట్రాక్టు కార్మికులకు 30% పిఆర్‌సి అమలు చేశారని, దేశవ్యాప్తంగా పొరుగుసేవల ఒప్పంద కార్మికులకు పిఆర్‌సి అమలు చేసిన ఏకైక నాయకుడు సిఎం కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని, ప్రతి ఏటా సంక్షేమ పథకాల కోసం 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రం గుజరాత్‌లో కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా వుందని, గుజరాత్‌లో కార్మికులకు భద్రత లేదని,కనీస వేతనాలు ఇవ్వడం లేదని అని అన్నారు. గుజరాత్‌లో ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదని, రైతులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అన్నారు. కాని బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్రంపై కుట్రలు చేస్తూ దాడి చేస్తున్నారని మంత్రి అన్నారు. సిఎం కెసిఆర్ కార్మికుల పక్షపాతిగా పనిచేస్తున్నారని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని, కార్మికుల సమస్యలు పరిష్కారిస్తామని చెప్పారు. ఒప్పందం కార్మికులకు కూడ త్వరలోనే సబ్బులు, బట్టలు పంపిణీ చేస్తామని చెప్పారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్‌కెవి నిరంతరం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు వల్దాసు మధుసూదన్, చాగంటి వెంకట రమణలతో పాటు వందలాది మంది మున్సిపల్ కార్మికులు బిఆర్ఎస్‌కెవిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌కెవి రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు గండూరి ప్రకాష్, మున్సిపల్ మాజి ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, అడ్వకేట్ బాణాల విజయ్ కుమార్, కౌన్సిలర్ తెహర్ పాషా, వల్దాస్ సౌమ్యజాని, కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, బిఆర్ఎస్‌కెవి మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చిలువేలు ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు జల్లి కృష్ణ, వెంపటి గురూజి, సమి, జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

# గులాబి జెండాయే అందరికీ అండ

*కోదాడ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*




గులాబీ జెండాయే అందరికీ అండ అని, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే మనందరికీ శ్రీరామరక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవబారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నడిగూడెం మండలం కరివిరాల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారందరికీ ఆయన గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోదాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుండి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, కొత్త పాత తేడా లేకుండా అందరినీ సమానంగా చూసే పార్టీ ఒక్క టిఆర్ఎస్ పార్టీయేనన్నారు. అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉండడంతో సముచిత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దేవబత్తిని సురేష్‌ప్రసాద్, మాజీ జడ్పీటీసి మార్తి ఉపేందర్, ఇంచార్జి సర్పంచ్ కృష్ణ, ఎంపిటిసి రణబోతు రామిరెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, గార్లపాటి కమల్ ఒడ్డి, షేక్ పీరయ్య, కలకొండ ఉపేందర్, పాతకొట్ల గోపి, జిల్లా కోటయ్య, కేగురు కృష్ణ, రణబోతు నరేందర్‌రెడ్డి, వంగూరి రమేష్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి

## వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం

*సూర్యాపేట, డిసెండర్ 28, ప్రభాతవార్త:*

కలెక్టరేట్లో పనిచేసే ఉద్యోగుల కొరకు వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధులపై ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవనశైలి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు తమ బిపి మరియు షుగర్‌ని పరీక్ష చేయించుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులు ఒత్తిడి లేని జీవితం గడపాలని, మానసికంగా దృఢంగా ఉండాలని కోరారు. బిపి షుగర్ నిర్ధారణ అయిన వారు క్రమం తప్పకుండా మాత్రలు వాడాలని అన్నారు. జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రతిరోజు కనీసం అరగంట వ్యాయామం చేయాలని, జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని, ఆహారంలో ఉప్పు తక్కువుగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ స్వాతి, ఎన్సిడి అధికారులు భూతరాజు సైదులు, సాంబశివరావు, సూపర్డెంట్ సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్, శంకరయ్య, ఏక స్వామి, సమద్, కవిత, హరి నాయక్ పద్మారావు, రవికుమార్, ఆకాష్, లక్ష్మి, భవాని, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలి

## జిల్లా విద్యాధికారి అశోక్



*పెన్‌పహాడ్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాదికారి కె. అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరి గాంధీ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేసి, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించి మాట్లాడారు. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం పెంచాలని కోరారు. అదేవిదంగా మన ఊరు మనబడిలో భాగంగా ఎంపికైన మండలంలోని లింగాల ఎంపీపీఎస్, తంగెళ్లగూఎం ఎంపీపీఎస్ పాఠ శాలలను అభివృద్ధి పనులను పరిశీలించి ప్రహారీ గోడల పనులను పూర్తి చేసి రంగులు వేయాలని సూచించారు. అనంతరం చీదేళ్ల, గాజుల మల్కా పురం జెడీపీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ఎస్వో ఆసియా జబీన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌పిష్స్, ఫీజు రియింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

## యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు




*దేవరకొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన 2200 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యపు వైఖరిని విడనాడాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని స్పోర్ట్స్ భవన్‌లో యూఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆద్వర్యంలో నిర్వ హించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థులపైన సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆరోపించారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకే విద్యార్థులకు ఇవ్వవలసిన 2200 కోట్లను పెండింగులో ఉంచి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పెండింగులో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలుగా ఉండడం వల్ల ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు సర్టిఫికేట్లు తీసుకునే క్రమంలో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తన్నారని వెంకటేశ్వర్లు మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వానికి విద్యార్థుల పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే పెండింగులో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మునావత్ కోటేస్, పాండు, ఇస్లావత్ ప్రసాద్, ఆలేటి రాకేష్, రమావత్ జగన్‌నాయక్, ఆదేపు వీరేందర్, నేనావత్ కళ్యాణ్, నేనావత్ సిద్దు, నారాయణదాసు, మధు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో దళిత బంధు యూనిట్ పరిశీలన

*చిట్యాల రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

మండలంలోని వెంబాయి గ్రామానికి చెందిన పంగరెక్క వెంకటేశంకు ఇటీవల దళిత బంధు పథకంలో డైరీ యూనిట్ మంజూరైంది. దీంతో ఆయన కట్టంగూరు మండలంలోని అయిటిపాముల గ్రామంలో డైరీ యూనిట్‌ను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. దీంతో డైరీ యూనిట్‌ను ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ఎల్. శ్రీనివాస్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. డైరీ నిర్వహణను లబ్దిదారుడిని అడిగి తెలుసుకున్నారు. షెడ్డు నిర్మాణం చేపట్టి, పాడి గేదెలను కొనుగోలు చేశానని, దీంతో నిత్యం 25 లీటర్ల పాలు విక్రయిస్తున్నానని తెలిపారు. డైరీ యూనిట్ నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ లబ్దిదారుని ఖాతాలో మిగిలి ఉన్న రెండవ విడత నిధుల మంజూరుకు అనుమతులు జారీ చేశారు.

# పనులు వేగవంతం చేయాలి

**నకిరేకల్,28డిసెంబర్,ప్రభాతవార్త:**
మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా నకిరేకల్ నియోజకవర్గం వ్యాప్తంగా వివిద పాఠశాలల్లో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. పట్టణంలోని బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న టాయిలెట్స్, ప్రహరీగోడ నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వేల కోట్లు ఖర్చుచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందని , విద్యావ్యవస్థపై సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు85 పాఠశాలలో వివిద అభివృద్ధి పనలుకు గాను సుమారు 25కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. దాదాపుగా అన్ని చోట్ల పనులు ప్రారంభమాయ్యయని, కొన్ని చోట్ల టెండర్ల ప్రక్రియ ఉందని అన్నారు. పనుల్లో అలసత్వం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిఎం అధికారులపై ఆగ్రహం:తిప్పర్తి రోడ్డులో పనుల జాప్యంపై జిఎంఆర్ అధికారులపై ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆగ్రహం వ్యకతనం చేశారు. నకిరేకల్, తిప్పర్తి రోడ్డులోని అండర్



పాస్‌వద్ద జిఎంఆర్ అధికారుల నిర్లక్ష్యంతోనే పైప్‌లైన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన మండిపడ్డారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభించాలని, ప్రజావరాలను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు.

# అయ్యప్ప స్వామి మండల పూజ

**నకిరేకల్,28డిసెంబర్,ప్రభాతవార్త:**
నకిరేకల్ మున్సిపాటిటీ పరిధిలోని పెద్ద చెరువు దగ్గర గల పన్నాల గూడెంలో శ్రీశ్రీశ్రీ హరిహరిపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం మండల పూజ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు నారి రామచంద్ర స్వామి, ఆరాల వెంకన్న స్వామి, పాలవెల్లి విశాఖ స్వాముల ఆధ్వర్యంలో గణపతి హోమం,పాలాభిషేకం, తేనాభిషేకం,చందన, నిర్వహించారు. అదేవిదంగా పదునెట్టాంబడి పడి మట్టించుట కార్యక్రమాన్ని గర్రె మురళి స్వామి నిర్వహించారు. అనంతరం ఆయన ధర్మపత్ని అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పగుడి చైర్మన్ రఘునందన్‌రెడ్డి, శేషరాజుపల్లి వీరస్వామి గోపిశెట్టి గిరిరాజుస్వామి, దయాకర్‌స్వామి, టెంటు శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్ స్వామి, నడికుడి



హేమంత్,నడికుడి యశ్వంత్, సురేష్ , అధిక సంఖ్యలో భక్తులు

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నకిరేకల్,28డిసెంబర్,ప్రభాతవార్త:**
నకిరేకల్ నియోజకవర్గంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ138వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులుఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ సెంటర్‌లో వారి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేశారు. అనంతరం రవీందర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, సీనియర్ నాయకులు నామిరెడ్డి కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, బొబ్బిలి నరసింహరెడ్డి, కందగట్ల వాసు, నాయకులు కొండ శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్,



సీనియర్ నాయకులు ఎండి, యూసుఫ్; మైనాఈర్ట నాయకులు రియాజ్ ఖాన్,నకిరేకల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ నాయకులు మల్లయ్య నరసింహ, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, దైద సురేష్, చెరుకు సైదులు, పశుపతి, పొట్టబత్తుల నగేష్; వరికుప్పల ముత్తయ్య, నాగరాజు, రవి, వెంకటేష్; శ్రవణ్, మాచర్ల శేఖర్, వంటెపాక బాస్కర్, పందిరి సతీష్, వంటెపాక విక్రమ్, మహేష్, శ్రీను , సైదులు, వ

# కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఈ దేశ చరిత్ర

**తిప్పర్తి,28డిసెంబర్,ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఈ దేశ చరిత్ర అని రాష్ట్ర నాయకులు,మాజి జెడ్‌పిటిసి తండు సైదులుగౌడ్అన్నారు. బుధవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పార్టీ జెండాఆవిష్కరించారు.138వ కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవం సందర్భంగా కేక్‌కట్‌చేసి,స్వీట్లు పంపిణి చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం సాధించడంలో , దేశ అభివృద్ధి , ఆధునిక భారత నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన పాత్ర ఉందని, పార్టీ పట్ల మనమంతా గౌరవంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం ప్రశాంత్, వార్డు మెండర్ సోమరాజు, చింతకుంట్ల నాగరాజు, పల్లె శేఖర్; జాకటి గౌడ్, అస్గర్ అలీ, చెన్నకేశవులు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టుపైనుండి పడి గీత కార్మికుడు మృతి

**చండూరు,28డిసెంబర్,ప్రభాతవార్త:**



చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన గిరి సత్తయ్య(65) అనే గీత కార్మికుడు బుధవారం తాటిచెట్టుపైనుండి పడి మృతి చెందాడు.మృతుడు సత్తయ్యకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అదేవిదంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సత్తయ్య మృతదేహాన్ని ఆయన సందర్శించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. సత్తయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట మండల గీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పర్సనల్ యాదగిరి, అధ్యక్షుడు అయితగోని మల్లేష్, మండల కమిటి నాతిని నరసింహగౌడ్,అయితగోని నరసింహగౌడ్, లక్ష్మయ్య,రాములు, తదితరులు ఉన్నారు.

## ఎర్రన్న యాదవ్‌ను పరామర్శించిన ఎంపిపి సర్వయ్య యాదవ్

**చండూరు,28డిసెంబర్,ప్రభాతవార్త:**



ఇటీవలి కాలంలో చామలపల్లి సర్పంచ్ మూడిగ ఎర్రన్న తండ్రి మరణించడంతో వారి దనదిశ కర్మకు అనివార్యకారణాలవల్ల రాలేకపోయినందుకు చింతిస్తున్నామని చందంపేట మండల ఎంపిపి బాంబుల సర్వయ్య యాదవ్ తెలుపుతూ బుధవారం లింగయ్య యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని తన నివాసంలో ప్రజా ప్రతినిధులతోకలిసి పరామర్శించారు.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చండూరు,28డిసెంబర్,ప్రభాతవార్త:**
ఇటీవల చండూరులో అకాల మరణం చెందిన ఏలే మల్లిఖార్జున్ కుటుంబానికి అతని చిన్ననాటి , 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు మృతుని తల్లికి 23వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిప్రోలు మహేష్,రాంబాబు, ఎస్ఎస్ బ్యాచ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

## ఘనంగా కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవం

*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 28 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా బుధవారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రాజీవ్‌భవన్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూలక వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో జెండా అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి అని, పార్టీ అభ్యర్థిగా ఎవరిని సూచిసే వారి గెలుపుకు కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ అన్నారు. మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) మాట్లాడుతూ 70ఏళ్ల పాలనలో ఎన్నో ప్రాజెక్టులను కట్టిందని, బ్యాంకులను జాతీయకరణ చేస్తే బిజెపి అన్ని ప్రైవేట్‌పరంగా చేస్తుందన్నారు. మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు చేసిన త్యాగాలు ఈ దేశ ప్రజలు ఎప్పటికి మరిచిపోరన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చిరుమర్రి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, సీనియర్





కాంగ్రెస్ నాయకులు మైబెల్లీ, బకారెడ్డి, బసవయ్య, యూసుఫ్,ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుదీన్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి,బండి యాదగిరిరెడ్డి,కొమ్ము శ్రీనివాస్, గంధం రామకృష్ణ,క్రికెటర్ జాని, లావూరి రవినాయక్, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, మంత్రాల రుణాల్‌రెడ్డి తో పాటు నాయకలు వెంకటేష్‌గౌడ్, గౌస్, ఇమ్రాన్, సలీం తదితరులు పాల్గొన్నారు. త్రిపురారం: అకిలభారత కాంగ్రెస్ కమిటి 138వ అవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండల పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి అధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ జాతిసమైఖ్యత, సమగ్రత, లౌకికవాద లక్ష్యాలతో పనిచేసే కాంగ్రెస్ పార్టీ దేశానికి సుస్థిర పాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోపగాని శ్రీనివాస్, అలంపల్లి జానయ్య, వెంకట్‌రెడ్డి, హుస్సేన్, సర్పంచ్ వీరయ్య, ఎంపిటిసి గట్టు

# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

*మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 28 ప్రభాతవార్త*

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల 29 నుండి 31 వరకు జరుగుతున్నాయని, 29న ఖమ్మం పట్టణంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు అకిలభారత కిసాన్‌సభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. సంపదను సృష్టించే రైతులు, రైతు కూలీలకు గిట్టుబాటు ధర, కూలి దొరక్క తీవ్ర అర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వారి సమస్యలపై మహాసభలో సుదీర్ఘ చర్చ చేసి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామన్నారు. బహిరంగ సభకు వ్యవసాయ కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం



చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబీర్ఖకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు మూడావత్ రవినాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, మంగారెడ్డి , పరుశురాములు, రొండి శ్రీనివాస్, పతాని శ్రీనివాస్, సంపత్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తోపుడు బండతో..ప్రజలకు ఇబ్బందులు

### -మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 28 ప్రభాతవార్త*

రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన తోపుడు బండ్లతో పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన స్ట్రీట్ వెండర్స్ సమావేశానికి చైర్మన్ హాజరై మాట్లాడుతూ చిరు వ్యాపారులు పట్టణంలో విచ్చలవిడిగా తోపుడు బండ్లు ఏర్పాటు చేసి నిలుపుతున్నారని, చెత్తవ్యర్థాలను రోడ్లపైన పారవేస్తున్నారన్నారు. వీటి వల్ల పట్టణ ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, పాఠశాలలు మూసివేసిన తర్వాత స్కూల్ పిల్లలు సాగర్‌రోడ్డులో ప్రయాణిస్తున్న సమయంలో తోపుడు బండ్ల కారణంగా రద్దీతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాగే పిఎం స్వనిధి పథకం కింద తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు. రుణాల చెల్లింపు కోసం మున్సిపాలిటీ



నుండి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బ్యాంకర్స్‌కు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, ఎఎస్‌ఐలు మాన్‌సింగ్, చంద్రయ్య, మున్సిపల్ ఎస్ఐ వెంకటరమణ, టిపిఎస్ అక్బర్, న్యాయవాది కొంక వెంకన్న, బ్యాంక్ అఫీసర్లు హరికృష్ణ, మహేష్, మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓలు మామిడాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,సిఎల్‌అర్‌పి పార్వతి, టిఎల్‌ఎఫ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

*చింతలపాలెం డిసెంబర్ 28 ప్రభాతవార్త*

మండలపరిధిలోగల బస్టాండ్ సెంటర్ నందు గ్రామపంచాయితీ నిధుల ద్వారా మంజూరైన రూ.9 లక్షల నిధుల ద్వారా నూతన సిసి రోడ్లను టిఆర్ఎస్ నాయకులు షేక్ అమీర్‌సాబ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎమెమ్మెల్యే సహకారంతో గ్రామ సర్పంచ్ అయేషా ఆధ్వర్యంలో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, నాయకులు మతీన్, నాగిరెడ్డి, నరేష్, శ్రీను, సైదులు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం



*కేతేపల్లి ,28డిసెంబర్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు కంసాటి శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెరుమాళ్ల శేఖర్, ఎంపిటిసి ప్రభాకర్, మాజి జెడ్‌పిటిసి జటంగి వెంకట్‌నర్సయ్యయాదవ్, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంగమ్మ , ఎన్‌ఎస్‌యుఐ నియోజకవర్గ ఇన్చార్జ్ అల్లి అంజన్ యాదవ్, పలు గ్రామశాఖలఅధ్యక్షులు కప్పల సైదులుగౌడ్, బయ్యా ముత్తయ్య, శ్రీను, యూత్ కాంగ్రెస్‌మండల నాయకులు మాచర్ల శ్రీను, పావురాల సైదులు, కొప్పు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గోడపత్రిక అవిష్కరణ

*త్రిపురారం,డిసెంబర్ 28 ప్రభాతవార్త*



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి దైద శ్రీను అన్నారు. బుధవారం మండలకేంద్రంలో మహాసభల గోడపత్రికను కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సైదులుతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 29,30,31న ఖమ్మంలో జరిగే సంఘం రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వల్లపు వెంకటయ్య, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు దైద జానకమ్మ,మైనం నాగయ్య, వల్లపుదాస్ హుస్సేన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# సహోద్యోగుల వితరణ

*త్రిపురారం,డిసెంబర్ 28 ప్రభాతవార్త*



మండలంలోని రాగడప గ్రామంలో ఇటీవల డిసిఎం ప్రమాదంలో మృతి చెందిన అద్దంకి ఉమాదేవి కుటుంబానికి సహోద్యోగులు రూ.20వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. మృతురాలు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసేదని, అమెతో కలిసిన పనిచేస్తున్న ఉద్యోగులు మానవతాదృక్పథంతో అర్థికసహాయం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవూరి కోటయ్య, కలకొండ వెంకటేశ్వర్లు, చిన్నబిక్షం, నాగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

శ్రీమన్నారాయణున్ని గోదాదేవి భర్తగా పొందడానికి భక్తి ప్రపత్తులతో ఆచరించిన పరమపవిత్రమైన మార్గళి ఉత్సవాలను నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు. ఆలయ ప్రధానార్చకులు కారంపూడి సంపత్‌కుమార శర్మ అర్చకత్వంలో, చైర్మన్ బండారు శ్రీనివాస్ గుప్త గీతల ఆధ్వర్యంలో ధనుర్మాస ప్రత్యేక పూజలను తెల్లవారుఝామునే నిర్వహిస్తున్నారు. ప్రాత:కాలం బ్రహ్మముహుర్తంలోనే పాశుర పఠనం, అనంతరం విష్ణుసహస్రనామాలతో స్వామి వారికి నిత్యకైంకర్యాలను ఆచరిస్తున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని పూజిస్తున్నారు. ధనుర్మాసంతో గోదాదేవి ఎంత భక్తి శ్రద్ధలతో స్వామిని కీర్తించారో అదే విధంగా ఈ మాసంలో మనం చేసే కీర్తనలు, భజనలు స్వామి వారికి ఎంతో ఇష్టమని ఆలయ అర్చకులు అన్నారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా చేపడుతున్న పాశుర పఠనం, నిత్య పూజలు, కూడారై, స్వామి వారి కళ్యాణోత్సవం తదితర కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని



ఆయన చైర్మన్ కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, బెల్లి దశరథ, మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆప్తులను కోల్పయిన పరువురు కుటుంబ సభ్యులకు పరామర్శ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

వివిధ కారణాలతో ఇటీవలి తమ ఆప్తులను కోల్పోయిన వారి వారి కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం పరామర్శించి వారికి తమ ప్రగాఢ సంతాపం తెలపడంతో పాటు ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. నార్కట్‌పల్లి మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన గాదె జాన్ రెడ్డి ప్రమాదవశాత్తు రైలు కింద పడి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన నడిగోటి యాదమ్మ , ఓర్సు యాదమ్మల కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవలి ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న ముక్కాముల శ్రీను, నీరుడు షణ్ముఖ, ముక్కిడి రవిల ఇంటి వద్దకు వెళ్ళి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి అండగా ఉంటామని ధైర్యాన్ని కల్పించారు. మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన మోదుగు ఆది రెడ్డి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.



## తైక్వాండోలో స్వర్ణం సాధించిన జీనియస్ స్కూల్ విద్యార్థి

భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



వికారాబాద్‌లో జిల్లాలోని అనంతగిరిపల్లి గ్రామంలో తేజ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో పుంసైలో జీనియర్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి చాట్ల అభిరాంరెడ్డి బంగారు పథకాన్ని సాధించాడని స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి అభిరాంరెడ్డిని మరియు తైక్వాండో కోచ్ కొండ్రెడ్డి శ్రీకాంత్‌ను ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఏవో జి. రవి, కరస్పాండెంట్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్ తోట శ్రీధర్‌లు అభినందించారు.

## లక్ష్మినర్సింహస్వామి కళాశాలలో సంస్మరణ సభ

భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



భువనగిరి పట్టణంలోని శ్రీలక్ష్మి నర్సింహస్వామి డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర సమరయోధుడు జైని మల్లయ్య గుప్తా సంస్మరణ సభను బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లయ్య పోరాటం, త్యాగం, సాహిత్య అభివృద్ధి, భాషాభిమానం మొదలగు అంశాలలో వారితో తమకున్న అనుబంధాన్ని గురించి నెమరు వేసుకున్నారు. ఈ సమావేశంలో కళాశాల సెక్రెటరీ రావిసుఖేష్ రెడ్డి, ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, ప్రొఫెసర్ శ్రీనివాస్, డాక్టర్ టి. మల్లారెడ్డి, డాక్టర్ డి. శేఖర్‌రెడ్డి, డాక్టర్ ఎస్. బుచ్చయ్య, డాక్టర్ కె. రమేష్, కళాశాల పూర్వ, ప్రస్తుత లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్ రెడ్డి జెండా ఆవిష్కరించి మిటాయిలు పంపిణి చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి స్వాతంత్ర ఉద్యమాల నుండి నేటి వరకు దేశ అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను గుర్తుచేశారు. అనంతరం పిజెఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, పిసిసి డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్‌కుమార్, డిసిసి కార్యదర్శి ఎండి. మజార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవైజ్ చిస్తి, కాంగ్రెస్ నాయకులు ఎడమ ప్రవీణ్, అంగడి నాగరాజు, ఆబేదలి, కుక్కదువు సోమయ్య, ఓబిసి రాష్ట్ర కన్వీనర్ బెండ శ్రీకాంత్, తాడూరు నర్సింహ, ప్రదీప్, ఉపెందర్, నితిన్, కౌన్సిలర్లు వడిచర్ల కృష్ణయాదవ్, సలావేద్దిన్ తదితరులు పాల్గొన్నారు.




## కుంభం అనీల్‌కుమార్ రెడ్డికి సన్మానం

భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన కుంభం అనీల్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతా సంఘటితమై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతీ ఒక్కరూ కంకణబుద్దులై పనిచేయాలని కోరారు. భువనగిరి నియోజకవర్గంలో ప్రజానాయకుడు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, పిసిసి డెలిగేట్ తంగళపల్లి రవికుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మజార్, నాయకులు ఎండి. ఫసుద్దీన్, గాజుల కుమార్, కానుగంటి ప్రేమ్‌కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు బోనగిరి నితిన్, ఆబేద్ అలీ, కూర వెంకటేష్, బొజ్జ నవీన్, లుడ్‌దయ, సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## హాలో బీసి చలో వరంగల్

భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



భువనగిరి విద్యుత్ బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మెరిట్ కం సీనియార్టీపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై యాజమ్యాం చేస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు ఈనెల 30న వరంగల్‌లో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం వెంకన్న గౌడ్, కోడెపాక కుమారస్వామి ఆద్వర్యంలో నిర్వహించే ధర్నాను ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అద్యక్ష, కార్యదర్శులు బొబ్బిలి మురళి, పొట్టబత్తుల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ధరణికోట నరేష్, బాలనర్సింహ, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజయ్య పాల్గొన్నారు.

# వాత్సల్యలో ఫార్మసీ ఓరియంటేషన్ ప్రోగ్రాం

*భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

జిల్లాలోని అనంతారం గ్రామ శివారులో గల వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా క్లినాక్సి సోల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈఓ వేమవరపు సతీష్‌కుమార్ మరియు వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చర్మన్ దరిపల్లి నవీన్‌కుమార్, ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జిలకర వెంకట సురేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి నైపుణ్యాలను అలవర్చుకోవాలని, ప్రతీ ఒక్కరూ రీసెర్చ్ రంగంవైపు మొగ్గుచూపాలని అన్నారు. బీఫార్మసీ విద్యార్థులకు ఎంతో ఉజ్వలమైన భవిష్యత్ ఉందని, ప్రతీ ఒక్కరూ ఇండస్ట్రీలోకి రావాలని, సొంతంగా ఇండస్ట్రీని నెలకొల్పి నలుగురికి ఉపాధి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు నాగేశ్వర్‌రావు, రంగా, వెలమారెడ్డి, జ్యోతి, బజాజ్, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కరుణాకర్, ఉమా, శంకర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# వికలాంగుల పెన్షన్ పెంపు కోసం చలో డిల్లీ

## ఎన్‌పిఆర్‌డి జాతీయ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గిరీష్‌కీర్తి

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

వికలాంగుల పెన్షన్ పెంచాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని ఆహార భద్రత కల్పించాలని మార్చ్ 15న చలో పార్లమెంట్ నిర్వహిస్తున్నామని ఎన్‌పిఆర్‌డి అఖిలభారత అధ్యక్ష,కార్యదర్శులు గిరీష్ కీర్తి, మురళీధరన్ పిలుపునిచ్చారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఎన్‌పిఆర్‌డి జాతీయ మహాసభలు బుధవారం ఘనంగా ముగిసాయి. దేశావ్యాప్తంగా వివలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేశారు. వీటి అమలు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించాలని మహాసభ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ పెంచాలని 2011లో పెంచిన పెన్షన్ ఇప్పటివరకు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న బ్యాక్లగ్ పోస్టుల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ప్రతీ వికలాంగునికి ఆహారభద్రత కల్పించాలిని అన్నారు. బడ్జెట్‌లో ఐదు శాతం నిధులు వికలాంగుల సంక్షేమానికి కేటాయించాని డిమాండ్ చేశారు.జాతీయ నూతన కమిటీ ఎన్నిక...ఎన్‌పిఆర్‌డి అఖిలభారత మహాసభల ముగింపు సందర్భంగా జాతీయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జాతీయ ప్యాట్రన్‌గా కాంత్రి గంగూలి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నంబు రాజన్, జాతీయ అధ ్యక్షులుగా గిరీష్ కీర్తి(కేరళ), ఉపాధ్యాక్షులుగా ఎం.అడివయ్య(తెలంగాణ), అనిర్బన్ ముఖర్జి(బెంగాల్), ఝాన్సి రాణి(తమిళనాడు), ప్రధానకార్యదర్శిగా మురళీధరన్, సహాయ కార్యదర్శులు రిషీకేష్(హర్యానా), సామ్య గంగూలీ(బెంగాల్), కైరెల్లి




ఎంపి(కేరళ), కోశాధికారిగా కెఆర్ చక్రవర్తి(తమిళనాడు) కమిటి సభ్యులుగా తెలంగాణ నుండి కె.వెంకట్, ఆర్.వెంకట్, సాయమ్మ, జెర్కొని రాజు ఎన్నికయ్యారు.

# ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి

*మోత్కూర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళిగా ఉన్న డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బీసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్లేకార్డులతో బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నలుగురు ఉండాల్సిన డాక్టర్లు ఒక్కరే ఉన్నారని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందక రోగులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. మున్సిపల్ కేంద్రం ఏర్పడి మూడు సంవత్సరాలు కావొస్తున్నా పూర్తిస్థాయిలో డాక్టర్లు లేక 24 గంటలు వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆరోగ్యమే మహాబాగ్యమంటున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డాక్టర్లను నియమించి ప్రజలకు వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు అటెండర్స్ ఉండాల్సి ఉండగా ఒకే అటెండర్ పోస్టు ఉండి మరొకరిని డిప్టెషన్‌పై అడ్డగూడూర్ పంపించారని వెంటనే డిప్టేషన్‌పై ఉన్న అటెండర్‌ను మోత్కూర్‌కు రప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు విమల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు కడమంచి నారాయణ, కడమంచి కార్తీక్, మహ్మద్ కాశి, మహ్మద్ అలీ, ప్రవీణ్, విజయ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను పరిశీలించిన ఎంపిపి

*భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను భువనగిరి ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులలో రాజీ పడవద్దని, నాణ్యతతో చేయాలని కోరారు. అనంతరం సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య మాట్లాడుతూ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, పనులు నాణ్యతతో చేయాలని ప్రజలకు ఉపయోగపడేలా పనులు చయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

*భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*




పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు అధ్యక్షతన, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డిల ఆద్వర ్యంలో కౌన్సిల్ సాదారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండా అంశాల్లో పొందుపర్చిన 5 అంశాలను చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం వివిద వార్డుల కౌన్సిలర్లు తమ వార్డులకు సంబందించిన సమస్యలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోత్నక్ ప్రమోద్‌కుమార్‌కు ఘన సన్మానం

*భువనగిరి టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను బుధవారం పలు స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ మాజి ప్రిన్సిపాల్ డాక్టర్ అక్షింతల కృష్ణమూర్తి మాట్లాడుతూ తన శిష్యుడు ఇంతటివాడు అయినందుకు గర్వపడుతున్నానని అన్నారు. కాచరాజు మిని ఫంక్షన్‌హాల్‌లో జరిగిని అభినందన కార్యక్రమానికి కాచరాజు జయప్రకాష్ అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో దళిత ఐక్య వేధిక అద్యక్షులు బట్టు రాంచంద్రయ్య, బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, సామాజికవేత్త హమీద్, స్టాలిన్, బాలేశ్వర్, రమేష్, మోయినుద్దిన్, సుబ్రమణ్యం, సరోజ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, ఎంపిటిసిలు గోలి నరేందర్‌రెడ్డి, టంటం బార్గవ్, జిట్ట రజిత అమరేందర్, సత్యవతి శ్రీనివాస్‌రెడ్డి, మాజి ఎంపిపి టంటం లక్ష్మయ్య, పంజాల పెంటయ్య గౌడ్, ముడావత్ రాజేందర్ నాయక్, వాసు, శివ, విజయ్‌సింహారావు, అంజయ్య, మహేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

*మోత్కూర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్మించిన కాంగ్రెస్ జెండాను కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆరెగూడెం గ్రామంలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతిష్ట కోసం పార్టీ శ్రేణులందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజీవ్‌గాంధి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కాయమని ప్రతీ కార్యకర్త నిర్విరామంగా కృషి చేయాలని కోరారు. ఆరెగూడెం బద్దం నాగార్జునరెడ్డి జెండాను ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.లక్ష్మినర్సింహారెడ్డి, మాజి మండల కాంగ్రెస్ అద్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రాంచంద్రుగౌడ్, మలిపెద్ది మల్లారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మలిపెద్ది మల్లారెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, దేవరపల్లి రంగారెడ్డి, కొనతం బిక్షం రెడ్డి, బద్దం స్వామిరెడ్డి, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల వెంకన్న, పచ్చిమట్ల బాల్‌రాజు, దేవరపల్లి సత్తిరెడ్డి, సామల వెంకట్‌రెడ్డి, పల్లె బిక్షం, కొంతం దామోదర్‌రెడ్డి, రాంపాక పాపయ్య, కొంతం మనోజ్, శంకర్‌రెడ్డి, అన్నెపు నర్సింహ, గడ్డం సోమనర్సయ్య, ఉయ్యాల అంజయ్య, మోత్కూర్ సురేష్, నరేష్‌రెడ్డి, నర్సింహ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పాలడుగు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ శంకుస్థాపన

*మోత్కూర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

మండలంలోని పాలడుగు గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ మరియు గ్రామ పంచాయతీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధులతో స్థానిక సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య ప్రారంభించారు. బుధవారం పాలడుగు గ్రామంలో బిసి కాలనీలో 350 మీటర్ల పొడవుతో సిసి రోడ్డు నిర్మాణం, జిపి ఫండ్ కింద రూ.7 లక్షలతో ఇంధిరమ్మ కాలనీలో 250 మీటర్ల నిర్మాణం చేయుటకు పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. నాలుగు సంవత్సరాలు మొదలుకొని తమ గ్రామాన్ని అంచలంచలుగా అభివృద్ధి చేసుకుంటూ గ్రామ సభలో అభివృద్ధి ప్రణాళిక ఏర్పరుచుకుని అభివృద్ధిని కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామానికి వీధి లైట్లు, రోడ్లు, నీటి సరఫరాపై ఎప్పటికప్పుడు ఎలాంటి లోటు కానివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, మాజి ఎంపిటిసి సభ్యులు అంతటి నర్సయ్య, రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, మాజి సర్పంచ్ ముక్కాముల వీరయ్య, రైతు సంఘం అద్యక్షులు వల్లపు సైదులు, గ్రామ పెద్దలు వెంకటయ్య, చంద్రయ్య, అంజయ్య, నారాయణ, అంజయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

*బీబీనగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

కాలుష్యకారక కంపెనీలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితంలేకుండా పోయిందని, ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలేదని కాలుష్య నిర్మూలన సమితి నాయకులు చెరుకు బాస్కర్ గౌడ్ అన్నారు. ఆస్టర్ ఇండస్ట్రీస్, అజంతా కెమికల్ పరిశ్రమలను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తూ గత 55 రోజులుగా చేస్తున్న రిలే దీక్షల్లో భాగంగా బుధవారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాలుష్యం వెదజల్లుతున్న రసాయన పరిశ్రమలపై అధికారుల పర్యావేక్షణ పూర్తి కొరవడిందని, అనుమతులు లేకున్నా నడిపిస్తున్న కంపెనీల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఇక్కడి రసాయన పరిశ్రమలు కాలుష్యం వెదజల్లుతున్నా ప్రజా సమస్యలు అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు షాపాలుగా మారాయని ఆరోపిస్తూ కాలుష్య కంపెనీలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి బాషబోయిన పెంటయ్య, భువనగిరి స్వామిగౌడ్, దేశం ముత్యాలు, సాయిలు, ఎర్కల శ్రీనివాస్, గాండ్ల బాల్‌రాజు, పంజాల శ్రీనివాస్‌గౌడ్, జగిని అంజనేయులు, దేశం శ్రీకాంత్, గొరిగె మహేష్, పాండు, శ్రీరాములు, ఎట్టెయ్య, అంజనేయులు, జహంగీర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 28 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జన్నయికొడె నగేష్, పల్లెపహాడ్ సర్పంచ్ సుబ్బారు వెంకటేశ్, పిఏసిఎస్ డైరెక్టర్లు నోముల వెంకట్‌రెడ్డి, ఎగ్గిడి యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, నోముల యాదగిరి, నాగం లక్ష్మారెడ్డి, కట్టెకోల హనుమంతు, బత్తిని ఉప్పలయ్య, పోతగాని మల్లేశం, వెంకన్న, దామోదర్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చేనేతసెల్ కన్వీనర్‌గా ఎన్నం శివకుమార్

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

పురపాలక కేంద్రానికి చెందిన ఎన్నం శివకుమార్‌ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్‌గా నియమిస్తూ నియామాక పత్రాన్ని బుధవారం రాష్ట్ర ఓబిసి అద్యక్షులు ఆలే బిస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నం శివకుమార్ మాట్లాడుతూ చేనేతసెల్ కన్వీనర్‌గా నియమించడం పట్ల చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఓబిసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, జిట్టా బాలకృష్ణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

*మోత్కూర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని కార్మికులు, ప్రజలు తిప్పికొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిట్టల చంద్రయ్య పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో నిర్వహిస్తున్నందున సంఘం పిలుపు మేరకు పాలడుగు గ్రామంలో జెండాను ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ఉపాధిహామి పథకానికి నిధులు కేటాయించకుండా ఉపాధి హామి చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో ఉపాధిహామి పనుల ద్వారా వ్యవసాయ కూలీలకు పనులు ఇవ్వాలని మరియు పట్టణ ప్రాంతాల్లో కూడా ఉన్న వ్యవసాయ కార్మికులకు పనులు చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు గుండు వెంకటనర్సు, చింతకింది సోమరాజు, రైతుసంఘం మండల నాయకులు దిడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య, పిట్టల గంగమ్మ, ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటిగా ఆయిల్‌ఫామ సాగు

*బీబీనగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*



రైతులు ఆయిలఫామ్ సాగుతో అధిక దిగుబడులు పొంది ఆదాయం పెంపొందించుకోవాలని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని మాదారం గ్రామ పరిధిలో ఎంపిటిసి ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫామ్ సాగును ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. మొట్టమొదటి సారిగా ఆయిల్‌ఫామ్ సాగును మండలంలోని మాదారం గ్రామంలో 8 ఎకరాల్లో సాగు చేయడం అభినందనీయం అన్నారు. అధిక దిగుబడి, లాభాలను సాధించే ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు కావాల్సిన ప్రోత్సాహకాలను, సబ్సిడీలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ జిల్లా అధికారి అనురాధ, ఆర్టికల్చర్ జిల్లా అధికారి అన్నపూర్ణ, అగ్రికల్చర్ ఏడి దేవ్‌సింగ్, ఏఓ దీప్తి, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, ఎంపిపి ఎర్కల సుధాకర్ గౌడ్, జెడ్పిటిసి గోలి ప్రనితా పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మందడి అలివేలు రాంరెడ్డి, ఎంపిటిసి జిట్ట రజిత అంరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పంజాల సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ రైల్వేస్టేషన్‌లో అన్ని రైళ్లను ఆపాలి

*బీబీనగర్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*

బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో అన్ని రైళ్లను ఆపాలని భారత రైల్వే మౌళిక వసతుల బోర్డు అధికారి ఉమాదేవికి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని, గూడూరు నుండి అన్నంపట్ల వెళ్లే మార్గ మధ్యంలో అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గూడూరు నరోత్తంరెడ్డి, కొలను లక్ష్మారెడ్డి, సోమారం శంకర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*

138వ జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు గునిగంటి రమేష్ పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పడినప్పటి నుండి దేశ సమైక్యతకు, దేశంలో బిన్నత్వంలో ఏకత్వానికి కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కిసాన్‌సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్‌రెడ్డి, మెరుగు శశికళ, సుక్క కుమార్, గునిగంటి వెంకటేశ్, జోగు శ్రీనివాస్, రావుల అనీల్, మహేష్, సూర్యప్రకాష్, వెంకటేశ్, రఘు, గణేష్, బాబు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికుడికి గాయాలు

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*

మండల పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన గంగదేవి అంజయ్య అనే గీతా కార్మికుడు ప్రమాదవశాత్తు తాటిచెట్టుపైనుండి పడడంతో గాయాలయ్యాయి. మంగళవారం సాయంత్రం వ్యవసాయ భావివద్ద తాటిచెట్టుపైకి ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారడంతో కిందపడిపోయాడు. దీంతో ఆయన రెండు కాళ్లు విరిగిపోయాయి. స్థానికులు 108 వాహనానికి ఫోన్‌చేసి చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*

మండలంలోని పారుపల్లికి చెందిన బండ సోమయ్య మృతిచెందాడు. ఆయన కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ సహకారంతో రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని కూరెళ్ల గ్రామంలో నెమ్మాని మారమ్మ అనారోగ్యానికి గురై మృతిచెందింది. ఆమె కుటుంబానికి సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*



మండలంలోని పారుపల్లికి చెందిన ఎం.బాస్కర్‌కు రూ.లక్ష ఎల్‌ఓసిని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి బుధవారం లబ్ధిదారునికి అందజేశారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం రూ.లక్ష మంజూరు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ లగ్గాని రమేష్ ఉన్నారు.

## గృహహింస కేసులో రెండేళ్లు శిక్ష

*బొమ్మలరామారం, డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*



గృహహింస మరియు ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో భువనగిరి మెజిస్ట్రేట్ కోర్టు రెండు సంవత్సరాలు జైలుశిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించారని ఎస్సై వెంకన్న బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. వివరాల ప్రకారం మండలంలోని చౌదరిపల్లి గ్రామానికి చెందిన సమాండ్ల నర్సింహ అతని భార్య నవీన ఆత్మహత్యకు ప్రేరేపించడంతో ఆమె వంటిమీద కిరోసిన్‌పోసి నిప్పంటించుకునే విదంగా ప్రయత్నాలు చేసి తీవ్ర గాయాలతో ఆమె 29-11-2016న చనిపోగా వారి తండ్రి కుంట నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఐపిసి 143/2017 అండర్ సెక్షన్ 498ఏ, 306 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేయగా నేడు శిక్ష పడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్యాప్తు అధికారి పి.సత్యనారాయణ, కోర్టు కానిస్టేబుళ్లు ఎన్.మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*బొమ్మలరామారం, డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*



నిరుపేద కుటుంబానికి నాగినేనిపల్లి ఎంపిటిసి పక్కీరు రాజేందర్‌రెడ్డి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బుధవారం మండలంలోని హాజీపూర్ గ్రామానికి చెందిన గొల్ల నరేష్ అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, జెల్లి శ్రీశైలం, చిప్పల సత్యనారాయణ, పక్కీరు సందీప్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, రాంరెడ్డి, పరిద మహేష్, చిప్పల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పెండింగ్ పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలి

*చింతలపాలెం డిసెంబర్ 28 (ప్రభాతవార్త)*



గ్రామాలలో పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని పంచాయితీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపిడివో గా ర్యానాయక్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో నర్సరీలలో మొక్కలను పెంచుటకు బ్యాగులను నింపి పనులు పూర్తి చేయాలని, అదేవిధంగా క్రీడాప్రాంగణాలు మంజూరైన గ్రామాలలో పనులు పూర్తి చేయాలన్నారు. హరిత హారంలో భాగంగా నాటిన ప్రతి మొక్క కు శుక్రవారం గ్రీన్‌డే రోజున పంచాయితీ ట్రాక్టర్‌తో నీళ్లు పోయాలని, చని పోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలను నాటాలన్నారు. ఈ సమావేశంలో ఎంపివో యాదయ్య, ఏపివో, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక

*చింతపల్లి డిసెంబర్ 28 (ప్రభాతవార్త)*



మత్స్య సహకార సంఘం ఆ ధ్వర్యంలో కుర్మేడ్ గ్రామంలో ముదిరాజ్ సంఘాన్ని బుధవారం ఏక గ్రీవంగా ఎన్నుకోడం జరిగింది. ఈ సందర్భంగా ము దిరాజ్ సంఘం అధ్యక్షునిగా చే పూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా పోలమోని యాదయ్య, ప్రధాన కార్యదర్శి పోలమోని శేఖర్, డైరెక్టర్ పోలమోని అయోధ్య, శ్రీను, భాస్కర్, ఎన్.యాదమ్మ, నారగోని శ్రీను,

## రైతుబంధు దేశానికే ఆదర్శం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్**

*తిరుమలగిరి డిసెంబర్ 28 (ప్రభాతవార్త)*

యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు పెట్టుబడి సహాయం కింద రైతుల ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం పట్ల తిరుమలగిరి మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడొద్దనే ఆలోచనతో సిఎం కెసిఆర్ రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తుందన్నారు. 10వ విడత రైతుబంధు ద్వారా యాసంగి సీజన్‌లో 70.54 లక్షల మంది రైతులు లబ్ది పొందుతున్నారన్నారు. తొలి రోజున ఒక ఎకరం ఉన్న వారికి 21లక్ష 2వేల 822మంది రైతుల అకౌంట్‌లో రూ.607.32 కోట్లు జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా దేశ మంతా రాను న్న రోజులలో కెసిఆర్ అమలు చేస్తానన్నారు. కాళేశ్వరం జలాలు విడుదల చేయడంతో మం త్రి జగదీష్‌రెడ్డి,ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుబంధు సహాయం డబ్బులను రైతులను పెట్టుబడికి ఉపయోగించాల ని ఆమె కోరారు.

## విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర శ్లాఘనీయం



*చింతపల్లి డిసెంబర్ 28 (ప్రభాతవార్త)*

తరగతి గదిలో పాఠాలు బోధించడంతో పాటు సమాజ నిర్మాణంలోను ఉపాధ్యాయులది కీలకపాత్ర అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలపరిధిలో మాల్ విటినగర్‌లో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి టిఎల్ఎం మేళా కార్యక్రమం బిజె గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర శ్లాఘనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగాప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన టిఎల్ఎం స్టాళ్లను పర్యవేక్షించారు. విద్యార్థులు తయారు చేసిన బోధనా పద్ధతిలో టిఎల్ఎంలతో విద్యార్థులలో మరింత సృజనాత్మకత పెరిగేందుకు ఈ టిఎల్ఎంలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, డిఈవో భిక్షపతి, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, జిల్లా మహిళ శిశుసంక్షేమ శాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, సర్పంచ్ శ్రీదేవి, ఎస్‌సిఆర్‌టి టెక్ట్‌బుక్స్ కోఆర్డినేటర్ సువర్ణ, వినాయక, ఎంవో రామచంద్రయ్య, మండల విద్యాశాఖాధికారి గురవారావు, ఎస్ఎల్ఎస్ మోడల్ ఆఫీసర్ శరత్‌యామి ని, జిఎచ్ఎంఎస్ కూరెళ్ల శ్రీనివాస్, ఎస్.కిరణ్‌కుమార్, మల్లికార్జున్, మోతీలాల్, అన్వర్, ఓ హమ బేగం,పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్షుడిని కలిసిన నేనావత్ కిషన్‌నాయక్

*చింతపల్లి డిసెంబర్ 28 (ప్రభాతవార్త)*



ఇటీవల నూతనంగా కాంగ్రెస్ పార్టీ (ఏఐసిసి) అధ్యక్షునిగా ఎన్నికైన మల్లికార్జున ఖర్గేను బుధవారం అఖిల భారత ఆదివాసీ జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్, పిసిసి సభ్యులు నేనావత్ కిషన్‌నాయక్, ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ జగన్‌లాల్‌నాయక్, బెల్యానాయక్‌లు బుధవారం ఢిల్లీలో జరుగుతున్న ఆదివాసీ సమావేశాలకు ముఖ్య అతిదిగా హాజరైన మల్లికార్జు న ఖర్గేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధం గా ఆదివాసీ చైర్మన్ మాగే, వైస్ చైర్మన్ బెల్యానాయక్‌లు సన్మానించారు.

# ఆరోగ్య తెలంగాణే ధ్యేయం

రాజాపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:

ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వమే ధ్యేయమని స్థానిక ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, జెడ్పిటీసీ చామకూర గోపాల్‌గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మండలానికి రూ.2,48,000 విలువైన చెక్కులు మంజూరు కాగా బుధవారం బేగంపేట గ్రామానికి చెందిన ఎన్. శోభారాణికి 20 వేలు, వై. భూపాల్‌రెడ్డికి 30 వేలు, కుర్రారం గ్రామానికి చెందిన రాగుల సంతోష్‌కి 60 వేలు చల్లూరు గ్రామానికి చెందిన ప్రవల్లిక 18,000 వేలు రేణికుంటకు చెందిన జి. కరుణాకర్‌కు 60,000 వేలు బొందుగుల వినోదికి 60,000 వేలు రావడం జరిగినది మంజూరైన చెక్కులను లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, పంబ కరుణాకర్, జూకంటి



మమతా బాలస్వామి, ఎంపీటీసీ లేగల శ్రీలత, సందిల బాస్కర్‌గౌడ్, మాజీ జడ్పిటీసీ జెల్ల బిక్షపతిగౌడ్, సీనియర్ నాయకులు బిల్లా శ్రీనివాస్, గుర్రం నరసింహులు, రేగు సిద్దులు, మేక వెంకటేశ్వరరెడ్డి, నక్కిర్తి కనకరాజు, బేగంపేట పాల చైర్మన్ సత్తయ్యగౌడ్ పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల మహాసభను విజయవంతం చేయాలి

దేవరకొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలోని అద్దంకి బైపాస్ రోడ్డులో ఉన్న ఆర్ఎంపి భవనంలో నిర్వహించే 16వ వార్షికోత్సవ మహాసభను ఈ నెల 30వ ఆర్ఎంపీ, పీఎంపీలు విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు పాలకూరి వెంకటేశ్వర్లు, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా ఈసీ మెంబర్లు శ్రీనివాస్, లక్ష్మణాచారి కోరారు. దేవరకొండ పట్టణం లోని సన క్లినిక్ ముందు మహాసభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమాజ సేవలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీలను ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షులు ఎం. లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎండి రిజ్వాన్, ఉపాధ్యక్షులు ఎర్ర బిక్షపతి, కోశాదికారి దువ్వ వెంకటేశ్వర్లు, ఆర్ఎంపీలు పులిజాల రాంబాబు, కుమారస్వామి, బాబా, నిరంజన్, మహేష్, శ్రీను,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మర్రిగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త



జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోనే దేశం అభివృద్ది చెందుతుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరపంగి శ్రీనివాస్, శ్రీనునాయక్, కృష్ణయ్య, కోటం శ్రీనివాస్, సిద్దాపురం జంగయ్య, ముద్దం నరసింహగౌడ్, బండి హనుమంతు, బేత వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, జంక్షన్ల సుందరీకరణ మార్కెట్ల నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం బస్టాండ్ వద్ద జరుగుతున్న జంక్షన్ నిర్మాణ పనులను అదే విధంగా దేవరకొండ రోడ్డులో కూరగాయల మార్కెట్, రైతుబజారు పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు ప్రజల రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో వట్టిపల్లి శ్రీనివాస్, జూలకంటి ధనలక్ష్మి, శ్రీనివాస్, ఈఈ రాములు, డిప్యూటీ ఈఈ నరసింహారెడ్డి, వెంకన్న, ఏఈ ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య భీమా కుటుంబానికి ధీమా

## రాంకో సెల్స్ ఆఫీసర్ సాయి శంకర్

మోతె, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



ఆరోగ్య భీమా కుటుంబానికి దీమా అని రాంకో సేల్స్ ఆఫీసర్ సాయి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నామవరం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుడు ఎస్‌కే సైదులు కూతరు అఫ్రిన్ అనారోగ్యానికి గురికాగా వారి కుటుంబానికి 25 వేల రూపాయల చెక్కును అందజేశారు. ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు ఆరోగ్య భీమాని చేసుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్య భీమా చేసుకోవడం వలన కుటుంబానికి ఆసరాగా ఉంటుందన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఆరోగ్య భీమాను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే లక్ష రూపాయలు అందించడం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ టెక్నికల్ ఇంజనీర్ బాలకృష్ణ, కంపెనీ డీలర్ కొత్తూరు గణేస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

రాజాపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను మాజీ మండల పార్టీ అధ్యక్షులు మంచాల వీరేశం ఎగురవేశారు. టౌన్ ఇన్చార్జ్ ఐరేని నవీన్‌కుమార్, సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్, పొట్ట బత్తిని భద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్ గోల్లెన నర్సింలు, నాయకులు చెరుకు కరుణాకర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బాపట్ల నరహరి సాయం

యాదగిరిగుట్ట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో మూడవ వార్డులో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన పన్నీరు నర్సమ్మ కుటుంబానికి టీఆర్ఎస్ పార్టీ తరపున పాపట్ల నరహరి బుధవారం ప్రగాడ సానభూతి తెలియజేస్తూ 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు ఆకుల బాల నరసింహాయాదవ్, టీఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్‌యాదవ్, గౌటి లక్ష్మీనరసిహా, గౌటీ సదానందం, పులిగిల్ల గిరి, మొత్కూపల్లి భాస్కర్, మొత్కుపల్లి బిక్షపతి, బూడిద వెంకటేశ్, పన్నీర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ జిల్లా అధ్యక్షునిగా అబ్బాస్ అలీ ఎన్నిక

నూతనకల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు అబ్బాస్ అలీ మండల కో ఆప్షన్ సభ్యులు జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి రాజ్ మహమ్మద్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన మొహమ్మద్ అలీ అబ్బాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కో ఆప్షన్ మెంబర్ల సమస్యలు పరిష్కరించి సంఘం అభివృద్ధికి పాటు పడతానని అన్నారు.

# మండలం కోసం కొనసాగుతున్న దీక్షలు

రాజాపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ 141 రోజు బుధవారం చుట్టఉన్న గ్రామప్రజల సమక్షంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో చిన్న గౌరయిపల్లి ఉపసర్పంచ్ గంజిపాండు కల్లెంబిక్షపతి చల్లురు చిన్న పోచయ్య, కలకంట్ల కొమురయ్య, గుర్రం సిద్దిరాములు, యస్.కె హుస్సేన్ రచ్చనర్సింములు, బొద్దుల వెంకటేశం, రచ్చ నర్సింహులు తదితరులు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రమాల అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

మర్రిగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త



సిపిఐ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ, బిజెపికి వ్యతిరేకంగా మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చిన కారణంగా బిజెపి నాయకులు సిపిఐ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి ఆరోపించారు. బుధవారం మ ర్రిగూడ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాంపల్లి మండలం తుంగపాడు గ్రామంలో సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా బిజెపి గుండాలు సిపిఐ నాయకులపై దాడులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బంగారు భవిష్యత్ కలిగిన యువతకు మద్యం తాపించి రెచ్చగొట్టి పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులకు పోరాడం, పోట్లాడడం తెలుసని హెచ్చరించారు. భవిష్యత్‌లో మతోన్మాద బిజెపి ఆగడాలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులపై దాడులకు పాల్పడిన బిజెపి గుండాలను తక్షణమే అరెస్టు చేయాలనా న్నరు. ఈ కార్యక్రమంలో బూడిద సురేష్, ఎరుకలి యాదయ్య, సలువోజు రామలింగచారి ఉన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం

**: మాజీ సీఎల్పీ నేత జానా**

**- హాలియాలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం**

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**





*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 28:*

వచ్చే ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలోనూ, అటు దేశంలోనూ కాంగ్రెస్ పార్టీదే అదికారమని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మి నర్సింహాగార్డెన్స్ లో నిర్వహించిన అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి అయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఅర్ గత ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని పూర్తిగా విస్మరించారని పేద ప్రజలకు డబుల బెడ్ రూం ఇళ్లు , రైతులకు రుణమాఫీ, డ్రొక్రా మహిళలకు రుణాలు, దళిఉలకు మూడెకరాల భూమి, వ్యవసాయానికి ఉచిత ఎరువులు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016 ఇస్తామని ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో విజయం సాధింంచన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. టీఅర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్లపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అయితే రాష్ట్రంఓ కల్వకుంట్ల ప్యామిలీ మాత్రమే బాగు పడుతుందన్నారు. రాష్ట్రంలో , దేశంలోనూ కాంగ్రెస్ పర్టీ కష్టాల్లో ఏమి లేదన్నారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రు వారసులు కాంగ్రెస్ పార్టీ వారన్నారు. బీఅర్ఎస్, బీజేపీ అడే దొంగనాటకాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో అపార్టీలకు ప్రజలకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అంతకు ముందు హాలియా ప్రధాన సెంటర్‌లో పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను అవిష్కరించారు. అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర యువనాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ జెడ్‌పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, కొండేటి మల్లయ్య, గోఫగాని మాధవి, కాకునూరి నారాయణగౌడ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, వెంపటి శ్రీనివాస్, పొదిల కృష్ణ, రాజేందర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, నెర్మటి వెంకట్‌రెడ్డి, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, మజహర్, పాండునాయక్, పాంపాటి శ్రీనివాస్, పోషం వెంకట్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, హనుమంతరావు, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరం: ఎమ్మెల్యే కూసుకుంట్ల

*మర్రిగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరం లాంటివని, ప్రభుత ్వ సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవార ం మండల కేంద్రంలోని విజయా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కళా ్యణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మండలంలోని 21 గ్రామాల్లోని 106 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 1,07,18,296 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ పథకాల కావాలని కోరుకుంటున్నారన్నారు. ఆడపిల్ల పెళ్లి పేదింటి



తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతగానో తోడ్పడు తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాడల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు ఆయన స్వంతంగా కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, ఎంపిపి మెందు మోహన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, సర్పంచ్‌లు కల్లు స్వాతి నవీన్‌రెడ్డి, వెంకటమ్మ, శేఖర్, సక్కు బాయి. నర్సమ్మ, పాక నగేష్, ఎంపిటిసిలు ఊరిపక్క సరిత నగేష్, బంతిలాల్, డిటి తారక రామన్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎస్ఐ సైదబాబు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యసాధన దిశగా పనిచేయాలి: జెడి లక్ష్మీనారాయణ

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

విదా ్యర్థులు తమ నిర్దేశించిన లక్ష్యసాధన దిశగా పనిచేయాలని మాజీ ఐపీఎస్, జేడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320ఈ గవర్నర్ తీగల మోహన్‌రావు ఆధ ్వర్యంలో స్థానిక లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇంప్యాక్ట్ ప్రోగ్రాంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ జీవితాన్ని ఛాలెంజింగ్‌గా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరు ఓపికతో పనిచేస్తే విజయాలు తథ్యమని సూచించారు. మాజీ రాష్ట్రపతి ఏపీజె అబ్దుల్ కలాం చెప్పిన విధంగా ప్రతి ఒక్కరూ కలలు కనాలని ఆ కలలను నెరవేర్చుకునేందుకు కఠోరమైన శ్రమ చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సాధించాలనే దృఢసంకల్పం అవసరమన్నారు. నేటి యువత సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని పేర్కొన్నారు. యువకులు, విద్యార్థులు తల్లిదండ్రులు చూపించిన మార్గంలో ప్రయాణించాలన్నారుర. ఉమ్మడి నల్లగొండ జిల్లా మహనీయులు చూపిన



పయనించాలన్నారు. పట్టణంలోని ఆయా డిగ్రీ, జూనియర్ కళాశాలలకు సంబంధించి 2 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగిని బీమయ్య, శివప్రసాద్, యారాల ప్రభాకర్‌రెడ్డి, బండా సాగర్‌రెడ్డి, శివశంకర్‌రావు, సింహాద్రి, రేపాల మదన్‌మోహన్, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి ఘనంగా సన్మానం

*పెన్‌పహాడ్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని జానారెడ్డి నగర్‌లోని దివంగత బీజేపీ నాయకులు కట్కూరి గన్నారెడ్డి నివాసంలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేను బిజెవైఎం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు 46వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కట్కూరి కార్తీక్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కట్కూరి కపిల్‌రెడ్డి, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి వెంకన్న, బిజెవైఎం మండల అధ్యక్షులు శనగాని సతీష్, మండవ నాగార్జున, శివ, గోవిందు, జనార్దన్, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నార్ముల్ మదర్ డెయిరి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*ఆలేరుటౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*



నార్ముల్ మదర్ డెయిరి 2023 నూతన క్యాలెండర్లను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూర్యాపేట తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం రోజున ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నార్ముల్ మదర్ డెయిరి చైరమన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, డైరెక్టర్లు అరుకాల గాల్‌రెడ్డి, దొంతిరి సోమిరెడ్డి, కర్నాటి జయశ్రీ ఉప్పల్‌రెడ్డి, చల్లా సురేందర్‌రెడ్డి, రచ్చలక్ష్మీ నర్సింహారెడ్డి, కోట్ల జలెందర్‌రెడ్డి, కస్తూరి పాండు, అకోశ్‌కుమార్, జీఎం ఈ. అజయ్‌కుమార్, డీజీఎం బి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి

*మోత్కూర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :*



మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళిగా ఉన్న డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బీసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్లేకార్డులతో బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నలుగురు ఉండాల్సిన డాక్టర్లు ఒక్కరే ఉన్నారని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందక రోగులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. మున్సిపల్ కేంద్రం ఏర్పడి మూడు సంవత్సరాలు కావొస్తున్నా పూర్తిస్థాయిలో డాక్టర్లు లేక 24 గంటలు వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆరోగ్యమే మహాబాగ్యమంటున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డాక్టర్లను నియమించి ప్రజలకు వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు అటెండర్స్ ఉండాల్సి ఉండగా ఒకే అటెండర్ పోస్టు ఉండి మరొకరిని డిప్టెషన్‌పై అడ్డగూడూర్ పంపించారని వెంటనే డిప్టెషన్‌పై ఉన్న అటెండర్‌ను మోత్కూర్‌కు రప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు విమల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు కడమంచి నారాయణ, కడమంచి కార్తీక్, మహ్మద్ కాశి, మహ్మద్ అలీ, ప్రవీణ్, విజయ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.